17వ బెటాలియన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



2లో




కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 25, జూన్ 2026 16 పేజీలు

విత్తు.. విపత్తు

2లో



తొలకరి పలకరించి జాడలేని వరణుడు

ఎండ తీవ్రతతో మొలకెత్తని విత్తనాలు

రెండోసారి నాటుతున్న విత్తనాలు

అదనపు ఆర్థిక భారంతో రైతుల అవస్థలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఈ హరీఫ్ సీజన్ రోహిణి కార్తె రోజే తొలకరి జల్లు పలకరించింది. నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయనే గంపెడు ఆశతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. కానీ మృగశిర కార్తె దగ్గరపడుతున్నా ఆశించిన వర్షాలు కురియడక పోవడంతో రైతు కుంగి పోయాడు. వానల కోసం మొగులు కేసి ఆశతో ఎదురుచుస్తున్నారు. ముందస్తుగా దుక్కులు దున్ని సిద్ధం చేసుకోని విత్తనాలు పెట్టారు. నిత్యం ఉరుములు, మెరుపులతో ఊరిస్తూ రైతన్నకు ఆశలు రెకెత్తించి వర్షం పడకపోవడం, భానుడు పంజా విసురుతుండడంతో అందోళన చెందుతున్నారు.

రాజన్న కోడెలను పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం..

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

తిప్పాపూర్ గోశాలలో రైతులకు రాజన్న కోడెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్



2లో

వేములవాడ టౌన్,ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.

వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం.. కలెక్టర్ చిత్రా మిశ్రా..



2లో

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని వీధి వ్యాపారులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ కళాభారతిలో బుధవారం నిర్వహించిన స్వనిధి మహోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మెప్మా పీడీ స్వరూప రాణి, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు వీధి వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

17వ బెటాలియన్‌లో
అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 17వ బెటాలియన్ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమానికి విధి నిర్వహణ సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తుందని ఏ డి జి పి సంజయ్ కుమార్ జైన్ తెలిపారు .17వ పోలీస్ బెటాలియన్‌లో ఫోర్ట్ వాల్, నార్త్ ఈస్ట్ గేట్, ఆధునిక యూనిట్ జిమ్‌ను అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్ బుధవారం వర్చువల్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏ డి జి పి మాట్లాడుతూ బెటాలియన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి సిబ్బంది సంక్షేమంతో పాటు, యూనిట్ జిమ్ ద్వారా పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. బెటాలియన్ పరిసరాల్లో నిర్మించిన ఫోర్ట్ వాల్, నార్త్ ఈస్ట్ గేట్ యూనిట్ భద్రత, సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు సంస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సురేష్ బెటాలియన్‌లో సిబ్బంది సంక్షేమం,



శిక్షణా కార్యక్రమాలు, ఫిట్‌నెస్ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. బెటాలియన్ సిబ్బందికి శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేసినందుకు కమాండెంట్ సురేష్ బెటాలియన్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. లు, ఆర్.ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల ఆర్థిక
అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం నిర్వహిస్తాం.. కలెక్టర్ చిత్రా మిశ్రా..

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: వీధి వ్యాపారుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని వీధి వ్యాపారులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ కళాభారతిలో బుధవారం నిర్వహించిన స్వనిధి మహోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మెప్మా పీడీ స్వరూప రాణి, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు వీధి వ్యాపారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కరీంనగర్‌లో స్ట్రీట్ వెండర్ కల్చర్‌ను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వీధి వ్యాపారుల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి అవకాశాలపై చర్చించేందుకు త్వరలో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్‌ను ఆదేశించారు. వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి జిల్లా యంత్రాంగం, మున్సిపల్ యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు. రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పీఎం స్వనిధి పథకం ద్వారా లభిస్తున్న అవకాశా లను వీధి



వ్యాపారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, మహిళా వ్యాపారులు మరింతగా అభివృద్ధి చెందేందుకు నగరపాలక సంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పీఎం స్వనిధి పథకం అమలులో ముందంజ లో ఉందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకా లను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. వ్యాపారులకు క్రెడిట్ సదుపాయాలు, ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. పీఎం స్వనిధి పథకం కింద మంజూరైన రూ.50 లక్షల విలువైన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం పలువురు వీధి వ్యాపారులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

నిర్దేశిత గడువులోగా రెవెన్యూ దరఖాస్తులను పరిష్కరించాలి

రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: రెవెన్యూ సంబంధిత దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని లిరాష్ట్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్‌లి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కొప్పుల వెంకట్ రెడ్డితోలి కలిసి రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిరెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ,లి రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని తెలిపారు. కులం, ఆదాయం, నివాసం తదితర మీ సేవ ధ్రువపత్రాలను తప్పనిసరిగా 30 రోజులలోపు జారీ చేయాలని, ఎలాంటి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. 60 రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో పరిష్కరించాలని ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి జూలై 10వ తేదీలోగా అన్ని అర్హ దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేకంగా రెవెన్యూ అధికారులు సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాధాబైనామా దరఖాస్తులన్నింటినీ జూలై 5వ తేదీలోగా పరిష్కరించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి, భూ భారతి, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండరాదని, పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక కార్యాచరణతో క్లియర్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నాణ్యత, పారదర్శకత పాటించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, ఆర్డీవోలు గంగయ్య, సురేష్, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, జిల్లాలోని తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రాజన్న కోడెలను పక్కదారి పట్టించే వారి పై కఠిన చర్యలు తీసుకుంటాం..

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
తిప్పాపూర్ గోశాల లో రైతులకు రాజన్న కోడెల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

వేములవాడ టౌన్,ప్రభాతవార్త: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి గోశాల నుంచి అర్హులైన రైతులకు కోడెలను పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ తిప్పాపూర్ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి గోశాలలో రైతులకు బుధవారం 120 జతల కోడెలను ఉచితంగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి కోడెను కట్టే సంస్కృతి ఇక్కడ ఉందని గుర్తు చేశారు. భక్తుల విశ్వాసానికి ప్రతీక కోడె మొక్కు చెల్లింపు అని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతులకు తిప్పాపూర్ గోశాల లో ఉచితంగా స్వామివారి కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

పంపిణీ చేసిన కోడెలను దేవాదాయ శాఖ, రెవెన్యూ శాఖ ఇతర శాఖల అధికారులతో నిత్యం తనిఖీ చేయిస్తామని స్పష్టం చేశారు. కోడెలను పక్కదారి పట్టించి ఇతర అవసరాలకు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వేములవాడ నియోజకవర్గంలోని మర్రిపల్లిలో అధునాతన సౌకర్యాలతో 40 ఎకరాల స్థలం గోశాలకు కేటాయించిందని తెలిపారు. త్వరలోనే గోశాల పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. కోడెలను సన్న, చిన్న కారు రైతులకు పంపిణీ చేస్తున్నామని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని అర్హులైన రైతులకు త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు.



విత్తు.. విపత్తు

తొలకరి పలకరించి జాడలేని వరణుడు
ఎండ తీవ్రతతో మొలకెత్తని విత్తనాలు
రెండోసారి నాటుతున్న విత్తనాలు
అదనపు ఆర్థిక భారంతో రైతుల అవస్థలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: ఈ హరీఫ్ సీజన్ రోహిణి కార్తె రోజే తొలకరి జల్లు పలకరించింది. నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయనే గంపెడు ఆశతో రైతులు సాగుకు సన్నద్ధమయ్యారు. కానీ మృగశిర కార్తె దగ్గరపడుతున్నా ఆశించిన వర్షాలు కురియడక పోవడంతో రైతు కుంగి పోయాడు. వానల కోసం మొగులు కేసి ఆశతో ఎదురుచుస్తున్నారు. ముందస్తుగా దుక్కులు దున్ని సిద్ధం చేసుకోని విత్తనాలు పెట్టారు. నిత్యం ఉరుములు, మెరుపులతో ఊరిస్తూ రైతన్నకు ఆశలు రెకెత్తించి వర్షం పడకపోవడం, భానుడు పంజా విసరుతుండడంతో అందోళన చెందుతున్నారు. ఈక్రమంలో రైతన్న తొలకరి పలకరించగానే ఆగమయ్యై ఆదిలోనే భారీగా విత్తనాలు కొనుగోలు చేసి దుక్కులలోనే పత్తి విత్తనాలు విత్తారు. రూ.లక్షలు ఖర్చు చేసి దుక్కి దున్ని సాగు చేస్తే విత్తనాలు మొలకెత్తలేవని, పెట్టిన పెట్టుబడి మట్టిపాలైందని రైతులు దిగాలు చెందుతున్నారు.మొలకెత్తక.. ఎండిపోయి వర్షకాలం ఎంత త్వరగా విత్తనాలు వేస్తే అంత మంచిదని, చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల బారిన పడకుండా పంటలు చేతికి వస్తాయని రైతుల నమ్మకం. ఈ మాసంలో ప్రారంభంలో కురిసిన వర్షంతో రైతుల్లో ఆశలు చిగురించి, విత్తనాలు వేయడం మొదలుపెట్టారు. జిల్లా వ్యాప్తంగా వేలా ఎకరాల్లో విత్తనాలు నాటిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. కానీ వరుణుడు కరుణించకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఓ వైపు పెట్రోల్, డిజిల్, ఖర్చులు పెరుగుగా ఇప్పటికే తిత్తనాలు, సేద్యం, కూలీల ఖర్చులు ఎకరాన సుమారు రూ.25వేల వరకు పెట్టారు. ఇక మొలకెత్తిన విత్తనం భూమిలో ఎండిపోగా, మొలకెత్తని విత్తనాలు మళ్లీ ఎప్పుడు పెట్టాలని ఆవేదన చెందుతున్నారు. బోర్లు, బావులు ఉన్న చోట కొందరు విత్తనాలకు నీరు అందిస్తున్నప్పటికీ, ఆసొకర్యం ఉన్న చోట రైతులు వర్షం కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈ వారంలోనైనా వర్షం పడకపోతే పెట్టిన పెట్టుబడి మొత్తం గాలిలో కలిసి పోతుందని అందోళన చెందుతున్నారు. సొంత భూముల్లో విత్తనాలు వేసిన రైతుల పరిస్థితి ఒకలా ఉంటే, కౌలు తీసుకున్న రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కౌలు చెల్లించి పంట సాగు మొదలు పెట్టిన రైతన్న, ఆటు పెట్టుబడి పెట్టి రెండు రకాలుగా నష్టపోవాల్సి వస్తుందని లబోదిబోమంటున్నారు. వాన దేవుడా కరుణించు..జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో వర్షాల కోసం రైతులు పూజలు చేస్తున్నారు. గ్రామదేవతలైన మైసమ్మ, పోశమ్మ, ఎల్లమ్మ, లక్ష్మీదేవి ఆలయాలతో పాటు వర్షాలు కురియాలని జలాబిషేకం చేస్తున్నారు. చిన్నారులు సైతం వరుణుడి కోసం కప్పతల్లి ఆటా ఆడుతున్నారు. వాన దేవుడు కరుణించేలా చూడాలని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రెండోసారి విత్తనాలు నాటాను సుంకరి తిరుపతి, రైతు సుద్దాల తనకున్న 5 ఎకరాల భూమిలో పత్తి పంట సాగు చేశాను. సకాలంలో వానలు కురుయకపోవడంతో నాటిన విత్తనాలు పూర్తిగా ఎండిపోయాయి. రెండోసారి విత్తనాలు నాటితే 5 ఎకరాలకు రూ.25 వేల ఖర్చు వచ్చింది. వానలు రాకపోవడంతో అదనంగా అప్పు చేసి విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. రైతు భరోసా,రైతు బందు వస్తే బాగుండు.

కోడెలను సంరక్షించి.. వ్యవసాయ పనులకు వినియోగించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఆన్లైన్ లో అన్ని పత్రాలతో దరఖాస్తు చేసుకున్న రైతులకు పశువైద్య, ఆలయ, వ్యవసాయ శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ద్వారా కోడెలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాజన్న ప్రసాదంగా స్వీకరించి.. కోడెలను రైతులు వ్యవసాయ పనులకే వినియోగించాలని సూచించారు. నిరంతరం కోడెలను పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎప్పటికప్పుడు కోడెలను తనిఖీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ రాకేష్, ఆర్డీఓ కె. ఎస్ బి. కుమారి, ఆలయ ఈఓ రమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ లోకేష్, వ్యవసాయ, రెవెన్యూ, ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల నివారణపై ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ ఓ) డాక్టర్ ప్రమోద్ కుమార్

కీటక జనిత వ్యాధుల నియంత్రణపై శిక్షణా కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఆరోగ్య సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని ఆరోగ్య పర్యవేక్షకులకు (సూపర్వైజర్లకు) కీటక జనిత వ్యాధుల నియంత్రణ మరియు నివారణ చర్యలపై జిల్లా స్థాయి సమావేశం మరియు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు మరియు పట్టణ ప్రాంతాల్లో దోమల నివారణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, జ్వరాల పర్యవేక్షణను కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) స్థాయిలో చేపట్టవలసిన జ్వరాల పర్యవేక్షణ, లార్వా సర్వేలు, యాంటీ లార్వల్ చర్యలు, హాట్‌స్పాట్ ప్రాంతాల గుర్తింపు, ఫ్రైడేడ్రై డే కార్యక్రమాల నిర్వహణపై పర్యవేక్షకులకు శిక్షణ ఇచ్చామన్నారు. సహాయక నర్సు మిడ్‌వైఫ్ (ఏఎనఎం)లు, ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి నిల్వ నీటిని తొలగించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ శ్రీరాములు పాల్గొని ఫీల్డ్ స్థాయిలో చేపట్టాల్సిన సర్వెలెన్స్ చర్యలపై అవగాహన కల్పించారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కిరణ్ కుమార్ పాల్గొని, ఈ నెల 28వ తేదీ ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి అధికారులు, ఆరోగ్య సంస్థల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

జీఓ సంఖ్య 5ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కార్మిక వ్యతిరేక జీఓ సంఖ్య 51ని వెంటనే సవరించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక శాసనసభ్యుడు (ఎమ్మెల్యే) కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా ఎటువంటి జాప్యం లేకుండా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. కార్మికుల పొట్టగొడుతున్న జీఓ సంఖ్య 51ని వెంటనే సవరించి, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో ఉన్న పాత కేటగిరీలను యథావిధిగా కొనసాగిస్తూ కార్మికులకు విధి నిర్వహణలో ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. కారోబార్ మరియు బిల్ కలెక్టర్ల సేవలను గుర్తించి వారికి ప్రత్యేక హోదా కల్పించాలని, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది అందరినీ 2వ వేతన సవరణ సంఘం (పీఆర్సీ) పరిధిలోకి తీసుకువచ్చి వేతన సవరణలు వర్తింపజేయాలని కోరారు. ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బందికి కనీస సామాజిక భద్రత కల్పిస్తూ తక్షణమే ప్రమాద బీమా మరియు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే ప్రభుత్వం మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని, లేనిపక్షంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జంగంపల్లి నరేష్, మామిడిపల్లి తిరుపతి, దొంత కనకయ్య, ముస్తఫా, సదానందం, స్వామి, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌కు అధికారంలో ఉండే హక్కు లేదు

ధర్నా కోసం వస్తే తహసీల్దార్ కార్యాలయంలో ఉద్యోగులేవరూ సమయానికి రాకపోవడమేంటి?

అధికార యంత్రాంగంపై స్థానిక ఎమ్మెల్యేకు పట్టు లేదు

బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్

జూలపల్లి,ప్రభాతవార్త:



ఆరు గ్యారంటీలు, 420 హామీలిచ్చి గద్దెనెక్కిన తరవాత గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీ కి రాష్ట్రంలో అధికారంలో ఉండే అర్హత హక్కు లేదని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల హామీల అమలులో వైఫల్యాన్ని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు.కార్యాలయం ఎదుట బైఠాయించి నినాదాలు చేశారు.అనంతరం తహసీల్దార్ లేకపోవడంతో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో ప్రదీప్ కుమార్,జ్యోతిబస్ లు మాట్లాడుతూ 6 గ్యారంటీల హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకొని ప్రజలను వంచించారని ఆరోపించారు.ప్రతి మహిళకు రూ,, 2500/ కల్యాణ లక్ష్మీ పథకంలో తులం బంగారం,500 కే గ్యాస్ సిలిండర్,పెన్షన్ రెట్టింపు,నిరుద్యోగులకు భృతి,విద్యార్థినులకు స్కూటీల పంపిణీ ఇలా ప్రగల్భాలు పలికారని ఒడ్డు దిగేదాకా ఓడ మల్లన్న ఒడ్డు దిగాక బోడ మల్లన్న అన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం పై ఈ ప్రభుత్వానికి పట్టు లేదని బుధవారం ధర్నా కోసం తహశీల్దార్ కార్యాలయానికి వస్తే 11 గం,, లు అవుతున్నా కూడా కార్యాలయంలో ఉద్యోగులు ఎవరు సమయానికి రాకపోవడం చూస్తే స్థానిక ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి అధికార యంత్రాంగంపై ఏపాటి పట్టు ఉన్నదో అర్థమవుతుందని ఇక్కడి ఉద్యోగుల పనితీరే ఇందుకు నిదర్శనమని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన పనితీరు మార్చుకొని ప్రజలకు క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో సేవలు అందించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేయాలని లేని పక్షంలో ప్రజల నుంచి తిరుగుబాటు తప్పదని దీనికి బిజెపిప్రజల పక్షాన నాయకత్వం వహిస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తీగల అశోక్,పెద్దల్ల ఐలయ్య,అందె శివ ప్రసాద్,మల్లెత్తుల అంజి,పొన్నం సంతోష్,ఆశాడుపు వెంకటేష్,కొమ్మ ఐలయ్య,దొడ్ల రాజిరెడ్డి, కంచి శ్రీనివాస్, మేరుగు కనకయ్య,గడ్డం తిరుపతి రెడ్డి,అమరగాని అజయ్,సందవేణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. బుధవారం రామగుండం పోలీస్ ప్రధాన కార్యాలయంలో వర్షాకాలంలో విధి నిర్వహణకు ఉపయోగపడే రెయిన్‌కోట్లను పోలీస్ సిబ్బందికి కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. ఎండనకా, వాననకా రాత్రింబవళ్లు కష్టపడి విధులు నిర్వహించే ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో ఈ రెయిన్‌కోట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విధి నిర్వహణ సమయంలో సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి బాధ్యతలను నిర్వర్తించాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విధులతో పాటు తమ ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామగుండం అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) కె.శ్రీనివాస్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు శేఖర్, మల్లేశం, రమేష్ మరియు కమిషనరేట్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలపై కేసులు నమోదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు తప్పనిసరిగా ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ యాక్ట్2005 నిబంధనల ప్రకారం లైసెన్స్ పొందిన తర్వాతే కార్యకలాపాలు నిర్వహించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.పోలీస్ కమిషనరేట్ పరిధిలో లైసెన్స్ లేకుండా ప్రైవేట్ సెక్యూరిటీ సేవలు అందిస్తున్న 7 సెక్యూరిటీ ఏజెన్సీలపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. అనుమతి లేకుండా సెక్యూరిటీ ఏజెన్సీలను నిర్వహించడం నేరమని పేర్కొన్నారు.గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్,,వొప్పదండి పోలీస్ స్టేషన్ పరిధుల్లో పనిచేస్తున్న ఆయా ఏజెన్సీలపై సెక్షన్ 20, 22 బిఎన్ఎస్ సెక్షన్ 318(4) కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఏజెన్సీల ద్వారా దాదాపు 146 మంది సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహిస్తున్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీల యజమానులు చట్టబద్ధమైన అనుమతులు, లైసెన్సులు పొందిన తర్వాతే కార్యకలాపాలు కొనసాగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీలు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత

దస్తగిరిపల్లి గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు వెంగళ కనకయ్య



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని పెద్దపల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామ పంచాయతీ 9వ వార్డు సభ్యుడు వెంగళ కనకయ్య అన్నారు. బుధవారం మండలంలోని దస్తగిరిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లకుండా విద్యార్థులను తీసుకెళ్తున్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సును గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు కలిసి అడ్డుకున్నారు. రేపటి నుండి గ్రామానికి ప్రైవేట్ బస్సులు వస్తే బాగుండదని యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉనికిని కాపాడుకునేందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు, గ్రామ మహిళా సంఘాలు అందరూ ఏకతాటిపైకి వచ్చి మమేకం కావాలని పిలుపునిచ్చారు. వార్డు సభ్యుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగితే విద్యాశాఖ నుండి మరొక ఉపాధ్యాయుడు రావడానికి సిద్ధంగా ఉన్నారని, పెద్దబొంకూరు నుండి ఉపాధ్యాయుడు సదానందం కూడా దస్తగిరిపల్లికి రావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. గ్రామంలోని పిల్లల చదువు బాధ్యతను తాను పూర్తిగా పర్యవేక్షిస్తానని, పాఠశాలలో ఉపాధ్యాయులు సరిగ్గా చదువు చెప్పకపోతే నిలదీసే హక్కు తల్లిదండ్రులందరికీ ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, కాబట్టి తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపించి విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన బోధనా సిబ్బంది భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సమన్వయ అధికారి ఊటూరి శ్రీనాథ్ తెలిపారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లా కలెక్టర్ ఆమోదంతో 06 తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామ ప్రజల కోరిక మేరకు వారి దాహార్తిని తీర్చేందుకై తన సురభి ఫౌండేషన్ ద్వారా మినరల్ వాటర్ ప్లాంట్ ను ..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు తన ఫౌండేషన్ ద్వారా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వాటర్ ప్లాంట్ గ్రామ



ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పల్లి రాణి రాజు, ఉపసర్పంచ్ బాసవేణి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పృథ్వి, వార్డ్ సభ్యులు,గోపు వసంత, కసవత్రి కళ్యాణ్, పల్లి శేఖర్, గోపు నక్షత్ర మధు, చొప్పరి పద్మ గంగాధర్, చొప్పరి లక్షి ్మ నారాయణ, ప్రణీత్, రవి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, సత్యనారాయణ, శంకర్, తుక్కయ్య, బిజెపి కోరుట్ల మండల అధ్యక్షులు పంచరి విజయ్, కోరుట్ల మండల బిజెపి ప్రధాన కార్యదర్శి గోపు ప్రశాంత్, ఉపాధ్యక్షులు భూమానందం, బూత్ అధ్యక్షులు లక్ష ్మణ్, బిజెపి నాయకులు బ్రహ్మయ్య, శిరీష్, మల్లేశం, విష్ణు, నాగరాజు, సుధాకర్, శివ, వీడీసీ అధ్యక్షులు లింబాద్రి, దేవాదాయ శాఖ అధ్యక్షులు మరిపెల్లి శంకర్, వివిధ పార్టీ ల నాయకులు గ్రామ ప్రజలు, బిజెపి, బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడి పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతుల

ప్రారంభించిన చైర్మన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల, ప్రభాతవార్త :

ప్రాథమిక పాఠశాల ఎస్.ఆర్.ఎస్.పీ క్యాంప్ గడి, కల్లూరు రోడ్, కోరుట్లలో ప్రీప్రైమరీ తరగతులను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్, డీఈఓ రాము లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్యా సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటార్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి జి. నరేశం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఉపాధ్యాయులు అబ్దుల్ రహూఫ్, పూర్ణచందర్, ధనలక్షి ్మ, సుమలత, రాజ్‌కుమార్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఓటు హక్కు రక్షణకు సర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలి

జూన్ 25 నుంచి ఇంటింటికి బీఎల్ఓ సందర్శన

భీమారం, ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో మూడో దశ ప్రక్రియ ప్రారంభమైనట్లు భీమారం మండల తహసీల్దార్ కె. వరంధన్ తెలిపారు.ఇప్పటికే మండలంలో ప్రీమ్యాపింగ్ ప్రక్రియ 80 నుంచి 85 శాతం వరకు పూర్తయిందని పేర్కొన్నారు. జూన్ 25 నుంచి బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేస్తారని తెలిపారు. ఓటర్లు ఫారంలో కోరిన వివరాలను పూర్తిగా నమోదు చేసి, తెల్లని బ్యాక్‌గ్రౌండ్‌తో ఉన్న తాజా పాస్‌పోర్ట్ సైజు రంగు ఫోటో అతికించి బీఎల్ఓ లకు తిరిగి అందజేయాలని సూచించారు.ఒకవేళ ఓటర్లు ఇంట్లో అందుబాటులో లేకపోతే బీఎల్ఓలు మూడు సార్లు సందర్శించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఉంటే సహాయం చేయడం కూడా బీఎల్ఓల బాధ్యతేనన్నారు. భద్రత కోసం ఫారం నింపిన తర్వాత ఒక ప్రతిని బీఎల్ఓ సంతకంతో తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఫారాల సమర్పణకు గడువు ఉంటుందని, జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అవుతుందని తెలిపారు. ఆ జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు.పేరు లేకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా జూలై 31 నుంచి ఆగస్టు 31 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాల ద్వారా సవరణలకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం అన్ని ప్రక్రియలు పూర్తి చేసి అక్టోబర్ 1, 2026న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు చెప్పారు.ఎన్నికల సంఘం సూచించిన పాస్‌పోర్ట్, జనన ధృవీకరణ పత్రం, ఎస్ఎస్సీ సర్టిఫికెట్, ప్రభుత్వ పెన్షన్ ఆర్డర్, భూమి లేదా ఇంటి పత్రాలు, ప్రభుత్వ ఉద్యోగి గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు తదితర అవసరమైన పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఆధార్ కార్డుతో పాటు మరో గుర్తింపు పత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఇది సువర్ణావకాశమన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును కాపాడుకోవాలని, ఒకే వ్యక్తి రెండు చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టవిరుద్ధమని, అటువంటి వారు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, బూత్ లెవల్ ఏజెంట్లు అందరూ ఎన్నికల సంఘం సిబ్బందికి సహకరించి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఎంఆర్వో వరంధన్ కోరారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను బుధవారం ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, అవసరమైన మరమ్మతు పనులను వెంటనే చేపట్టాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. డ్రైనేజీ చివరి భాగంలో నీటి నిల్వలు లేకుండా ఉండేందుకు ఇంకుడు గుంతలను నిర్మించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరికెల్లా లతిక నరేష్ , పంచాయతీ కార్యదర్శి నరసారెడ్డి, వార్డ్ సభ్యుడు నరేష్ తదితరులు పాల్గొన్నారు.





డ్రగ్స్ తో జీవితం అంధకారం

కథలాపూర్ ఎస్సై రవి కిరణ్

కథలాపూర్ ప్రభాతవార్త



మండల కేంద్రంలోని కలా దర హైస్కూల్లో స్థానిక ఎస్సై రవికిరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రవి కిరణ్ మాట్లాడుతూ గంజాయి మత్తు లాంటి పదార్థాలు తీసుకోవడం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తు అంధకారమవుతుందని, సైబర్ క్రైమ్ వల్ల విద్యార్థులు అనవసరమైన ఆర్థిక నష్టాల గురవుతున్నారని కాబట్టి విద్యార్థులు భవిష్యత్తులో వీటిపై అవగాహన కలిగి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం భూమారెడ్డి ప్రిన్సిపల్ కమలాకర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ఘనంగా శ్రీ దుర్గా దేవి ఆలయ

చతుర్థ వార్షికోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ దుర్గాదేవి మందిర చతుర్థ వార్షికోత్సవం పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, గణపతి పూజ, పుణ్యా వచనం, నవగ్రహ కలశ స్థాపచండీ హోమం పూర్ణాహుతి నిర్వహించి మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ అన్నప్రసాద కార్యక్రమాన్ని పిల్లల వైద్యులు మిట్టపెల్లి రాజేష్ శ్రీలక్షి ్మ ప్రారంభించారు. అనంతరం మహిళలు లలిత సహస్ర పారాయణం ఘనంగా నిర్వహించారు.దేవాలయ చతుర్థ వార్షికోత్సవ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చెర్ పర్సన్ తిరుమల వసంత గంగాదర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్, మున్సిపల్ డిఈఈ అరుణకుమార్, వైద్యులు రేగొండ రాజేష్, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు బచ్చు శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఎలుగూరి కిరణ్, దేవాలయ నిర్వాహకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పెండెం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మన్నెగూడెం పాఠశాలలో డ్రగ్స్

వ్యతిరేక అవగాహన కార్యక్రమం

భీమారం, ప్రభాతవార్త : మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈగిల్ ఫోర్స్ తెలంగాణ ఆధ్వర్యంలో భీమారం మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి ఎస్సై ఎం. శ్రీధర్ రెడ్డి విద్యార్థులు, యువత గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు వ్యక్తిగత జీవితాన్నే కాకుండా కుటుంబాలు, సమాజాన్ని కూడా నాశనం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్యపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. యువత మంచి మార్గంలో నడుస్తూ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ విక్రయం, వినియోగం లేదా అక్రమ రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు జి. హరి క్రిష్ణ, లక్షి ్మనారాయణ, బాలకిషన్, చంద్రశేఖర్, పాఠశాల విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలి

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 24, ప్రభాతవార్త :

రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత కోరారు. కుమురం భీం జిల్లా జైనూర్ మండల కేంద్రంలో రూ.1.25 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం, భవనాల సముదాయాలను ఆసిఫాబాద్, ఖానాపూర్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, వెడ్మ బొజ్జు సంయుక్తంగా భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయంతో పాటు 12 గదుల భవనాల సముదాయాలను నిర్మించడంతో మార్కెట్ కమిటీకి స్థిరమైన ఆదాయం చేకూరుతుందన్నారు. విత్తన, ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా ఒరిజినల్ రసీదులు తీసుకోవాలని, పంట చేతికి వచ్చే వరకు వాటిని భద్రపరుచుకోవాలని సూచించారు. మార్కెట్లో



నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం నూతన మార్కెట్ కార్యాలయం ప్రాం గణంలో ఈజీఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొడప ప్రకాశ్, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ రావు, వైస్ చైర్మన్ బానోత్ జైవంత్ రావు, ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు అత్రం సుగుణక్క, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్, డీసీసీ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ ముఖీద్, ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంకీ సెంటర్ పరిశీలన, ఎస్ఐఆర్‌పై సమీక్ష

నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 24, ప్రభాతవార్త:

బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ప్రత్యేక అధికారికి స్వాగతం పలకడం, మంకీ రెస్క్యూ సెంటర్ పరిశీలన, ఎస్ఐఆర్‌పై సమీక్షతో బిజీబిజీగా గడిపారు. "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" సమీక్షలో పాల్గొనేందుకు జిల్లాకు వచ్చిన ప్రత్యేక అధికారి ఇలంబర్తికి కలెక్టర్ భవేశ్ మిశ్రా అటవీ శాఖ వసతి గృహంలో పూల మొక్క అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామంలోని గండిరామన్న హరితవనంలో గల మంకీ రెస్క్యూ సెంటర్‌ను పరిశీలించారు. ఇప్పటివరకు పట్టుకున్న కోతులు, వాటి పునరావాసం, మంకీ క్యాచర్స్ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఎఫ్‌వో సుశాంత్ సుఖదేవ్ బోబడే వెంట ఉన్నారు.సాయంత్రం కలెక్టరేట్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)



ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశ మయ్యారు. ఓటరు జాబితా సవరణను పూర్తి పారదర్శకంగా చేపడ తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చని తెలిపారు. జూలై 31న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ రోల్ ప్రచురిస్తామని, జాబితాలో పేరు లేని వారు ఫారం 6, 7, 8లతో ఈఆర్ఓలను సంప్రదించాలని సూచించారు. గుర్తింపు పొందిన ప్రతి రాజకీయ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ (బిఎల్ఎ)లను నియమించాలని కోరారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకుండా చూస్తామని, బిఎల్ఓలు, బిఎల్ఎలతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐఆర్‌లో బిఎల్ఎలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, ఆర్డీఓలు దేవీదాస్, మోహన్ సింగ్, వివిధ పార్టీల ప్రతినిధులు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, జూన్ 24, ప్రభాతవార్త

భూ సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలం పుష్పల్వానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన భూ సర్వే అవగాహన సదస్సుకు ఎ.డి.ఎస్.ఎల్.ఆర్. శ్రీనివాస్, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి రికార్డులతో సరిచూసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సర్వే చేపట్టి ఆయా బ్లాక్ లకు పన్ను విధించడం జరుగుతుందని తెలిపారు. భూ సర్వే సమర్థవంతంగా చేపట్టడం జరుగుతుందని, ఒకసారి తప్పు జరిగితే సవరించడానికి సమయం పడుతుందని తెలిపారు. పట్టాదారులు తమ భూములకు సంబంధించి హద్దులను సమగ్రంగా చేసుకోవాలని, రికార్డుల ప్రకారం చర్యలు తీసుకోవడం



జరుగుతుందని, ఈ క్రమంలో మోకా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుదారులు సరైన పత్రాలతో సర్వేలో పాల్గొనాలని, అర్హులైన వారికి మాత్రమే సర్వే ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో బోగస్ ఉన్న వాటిని రద్దు చేయడం జరుగుతుందని, వివాదాలలో ఉన్న భూములను న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సర్వే సమగ్రంగా జరిగినట్లయితే భవిష్యత్తులో భూమి వివాదాలకు అవకాశం లేకుండా పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి అధికారులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులలో సమయపాలన పాటించాలని సూచించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని కొన్నంపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించి అధికారులు, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షి ంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై పోలీసులకు ఫిర్యాదు

మంథని ప్రభాతవార్త:మంథని మండలంలోని మల్లెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారంలో పలువురు వ్యక్తులపై మంథని పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేసినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో మామిడల అశోక్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవకతవకలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో సంబంధిత అధికారులు విచారణ చేపట్టగా పలు అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. విచారణలో భాగంగా లారీ డ్రైవర్లు, సిబ్బంది వాంగ్మూలాలు నమోదు చేయగా స్థానిక రైతుల వద్ద నుంచి కాకుండా ఇతర జిల్లాలు, మహారాష్ట్ర నుంచి ధాన్యాన్ని తరలించి కొనుగోలు చేసినట్లుగా చూపించేందుకు నకిలీ ట్రక్ సీట్లు జారీ చేసినట్లు తేలిందన్నారు. విచారణలో ట్యాబ్ ఆపరేటర్ ఆర్థిక ప్రయోజనాల కోసం నకిలీ ట్రక్ సీట్లు జారీ చేసినట్లు, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించినట్లు వెల్లడైందన్నారు. ఈ మేరకు మల్లెపల్లి పీపీసీ ఇన్‌చార్జి బి. సందీప్, ట్యాబ్ ఆపరేటర్ తాటి నరేష్, ప్యాక్స్ స్టాఫ్ అసిస్టెంట్ ఎస్. నరేష్, వాహన యజమానులు తల్ల అంజి, తల్ల శేఖర్, రమేష్, లారీ డ్రైవర్లు పిట్టల అర్జున్ కార్తికేయ, కొలకని రవికుమార్, స్టాఫ్ అసిస్టెంట్ ఎస్. నరేష్ సోదరుడు ఎస్. హరీష్, అలాగే సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ నివేదికలో అనుమానాస్పద లావాదేవీలకు సంబంధించి పేర్కొన్న కడియాల రాకేష్, తాటి రేణికతో పాటు దర్యాప్తులో ప్రమేయం ఉన్న ఇతరులపై మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.విచారణలో మూడు లారీలు సుమారు 2,213 బస్తాలు 885.20 క్వింటాళ్ల ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా నకిలీ ట్రక్ చీట్ల ఆధారంగా మొత్తం 5,421 బస్తాలు 2,168.40 క్వింటాళ్లు రూ. 51,39,000/ విలువైన ధాన్యం కొనుగోలు జరిగినట్లు రికార్డుల్లో గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు వ్యవస్థను దుర్వినియోగం చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడంతో పాటు నిజమైన రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సీఈవో మామిడి అశోక్ తెలిపారు. ఈ వ్యవహారంపై తదుపరి దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

ఓదెల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌గా శిరీష

ఓదెల,ప్రభాతవార్త:



తెలంగాణ మోడల్ స్కూల్ (టీ,జీ,ఎం,ఎస్)ఓదెల నూతన ఎఫ్,ఎ,సి ప్రిన్సిపల్ గా ఎం, శిరీష బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు బోద నేతర సిబ్బంది,ఆమెకు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు ఆమె ఆధ్వర్యంలో పాఠశాల,విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధి విద్యార్థుల శ్రేయస్సు కోసం పూర్తి సహకారం అందిస్తామని నూతన ప్రిన్సిపల్ శిరీష తెలిపారు.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో బుధవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడంతో పాటు యువతకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు.ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల జైకారాల మధ్య నిర్వహించిన బోనాల ఊరేగింపు ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కౌన్సిలర్ పెంటరి రాజు

మంథని ప్రభాతవార్త: ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు వసతులు కల్పిస్తుందని అంగన్వాడి కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మంథని మున్సిపల్ 10వ వార్డ్ కౌన్సిలర్ పెంటరి రాజు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని 16వ అంగన్వాడి సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. మంథని పట్టణంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని అన్నారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. కాగా 16వ సెంటర్ అంగన్వాడి కేంద్రం చిన్నారులకు ఆనువుగా ఉందన్నారు. ఆయన వెంట అంగన్వాడి టీచర్ కూతట్ల రాజమణి ఉన్నారు.



కేసుల దర్యాప్తులో నాణ్యత ఉండాలి

నేరాల నియంత్రణ, ప్రజా భద్రత, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి.

రెనోవేషన్ చేసిన మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ, జిల్లా ఎస్ పి అశోక్ కుమార్.





మెట్‌పల్లి,ప్రభాతవార్త: నేరాల దర్యాప్తులో నాణ్యత తో పాటు,వేగవంతం ఉండాలని జిల్లా ఎస్ అశోక్ కుమార్ అన్నారు.మెటుపల్లి పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో పున రుద్ధరించిన (రెనోవేషన్ చేసిన) మెట్‌పల్లి పోలీసు సర్కిల్ కార్యా లయాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా కార్యాలయంలో కల్పించిన సౌకర్యాలు, రికార్డుల నిర్వహణ, భద్రతా చర్యలు, సిబ్బంది పనితీరు,ప్రజలకు అందిస్తున్న సేవలను ఎస్పీ పరిశీలించారు.అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించి,కార్యాలయ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే అంశాలపై సూచనలు చేశారు. అనంతరం ఎస్ పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండటంతో పాటు,సిబ్బందికి అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.అలాగే వార్షిక తనిఖీల్లో భాగంగా సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్పీ సర్కిల్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు,అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను,పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, పరిశీలించారు. గ్రేవ్ కేసులలో ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు.ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని,తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సి.ఐ కి సూచించారు. అలాగే సర్కిల్ పరిదిలోని రౌడీ షీటర్లు ,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటి కప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.కమ్యూనిటీ పోలీసులలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని ,అదేవిధంగా సి సి కెమెరాలు యొక్క ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ ప్రతి గ్రామములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.నేరాల నియంత్రణలో విజిబుల్ పోలీసింగ్, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందులో భాగంగా మెట్ పల్లి సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఎస్పీ మొక్కలు నాటడం జరిగింది.ఈకార్యక్రమంలో డిఎస్పీ రాములు,మెటుపల్లి,కోరుట్ల సి.ఐ లు సురేష్ బాబు,లక్ష్మీ నారాయణ,డిసిఆర్బి ఎస్.ఐ ప్రదీప్,ఎస్ఐ లు కిరణ్ కుమార్,అనిల్ ,చిరంజీవి, నవీన్, గంగాధర్, రాజునాయక్, రవికిరణ్, శ్రీధర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాల పంపిణీ

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం మెట్‌పల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని చావిడి చౌరస్తాలో గల డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, విద్యార్థులు విద్యను ఆయుధంగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. సమాజంలో సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ ప్రజల మధ్య పనిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పట్టణ బీజేపీ కౌన్సిలర్లు బొడ్ల రమేష్, అరిసె వనజ మురళి, అనూష రాకేష్, మద్దెల లావణ్య, సుంకేట విజయ్, కుడుకల రఘు, తోకల సత్యనారాయణ, ఇల్లెందుల కృష్ణమాచారి, కొల్లేపు శ్రీనివాస్, బొడ్ల గౌతమ్, గుజ్జు గంగాధర్, అరిగెల అజయ్, సోమిడి సునీత, సుంకె అశోక్, తోగిటి రమేష్, తిరుమల్, తోకల నరేష్, ముక్క నరేష్, మొగిలిపాక రాజయ్య, గుండవేణి శేఖర్, ఎదులాపురం కుమార్, పడిగేల శ్రీనివాస్, తాళ్లపల్లి సతీష్ గౌడ్, పోతు ప్రసాద్, అంబల్ల జగన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ, బీజేవైఎం నాయకులు, పాల్గొన్నారు

టీవీ కే హోటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో ఈరోజు ప్రారంభమైన టి వి కే గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పాల్గొని హోటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కరీంనగర్ రోడ్డులోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన టి వి కే గ్రాండ్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చైర్‌పర్సన్, హోటల్ అభివృద్ధి చెందుతూ జగిత్యాల ప్రజలకు నాణ్యమైన ఆతిథ్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వానరాసి మల్లవ్వతిరుమలయ్య, దుమాల రాజ్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జి ఆర్ దేశాయ్, గోలి శ్రీనివాస్, హోటల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



గాన కోకిల కళానికేతన్ నూతన కార్యవర్గానికి సన్మానించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల గానకోకిల కళానికేతన్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా ఈరోజు ఎమ్మెల్సీ ఎల్ రమణ ని జగిత్యాల వారి క్యాంప్ కార్యా లయంలో మర్యాదపూర్వకలువగా ఎమ్మెల్సీ ఎల్ రమణ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎలగందుల రవి, ప్రధాన కార్యదర్శిగా పుప్పాల అశోక్ కుమార్, న్యాయ సలహాదారులుగా ముసుకు దామోదర్ రెడ్డి గార్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు చిట్ల రవి, తోకల రమేష్ బాబు, జంగిలి గోపి,కుత్తలా రమణ,లలిత మనోహర్ రాజ్, ఎలిగేటి రాజేంద్ర ప్రసాద్, నాయకులు వొళ్ళాల గంగాధర్, తేలు రాజు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



తహసీల్దార్ కు సన్మానం

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



భారతదేశ జనగణన మొదటి విడత హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ విజయ వంతంగా నిర్వహించిన తహసీల్దార్ నీత ను పట్టణంలోని తహసీల్దార్ కార్యా లయంలో జనగణన సూపర్వైజర్ లు బుధవారం సన్మానించారు.అలాగే స్టాటిస్టికల్ ఆఫీసర్ గంగారెడ్డి ని సన్మానించారు.అనంతరం తహసీల్దార్ చేతుల మీదుగాఏన్యూమరేటర్స్, సూపర్వైజర్లకు అటెండెన్స్ సర్టిఫికెట్లు అందచేశారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు నరసింహ చారి, రాజేందర్, రమేష్, వెంకటేశ్వరరావు, రవీందర్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

సర్ ను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త: గంభీరావుపేట మండలంలో గురువారం నుండి మొదలయ్యే సార్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మారుతి రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మొదటి వారం లోగా బి ఎల్ఓ లు క్షేత్ర స్థాయిలో ఇంటి ఇంటికి వచ్చి నేరుగా ఓటర్ కి ఎన్యుమరేషన్ ఫామ్స్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కుటుంబంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరి ఫోటో ప్రింట్ తీయించి దగ్గర ఉంచుకొని బీఎల్ఓ లు ఇంటికి వచ్చినప్పుడు ఎన్యుమరేషన్ ఫామ్ కి అతికించి మరియు అట్టి ఫామ్ ని నింపి బి ఎల్ ఓ లకు ఇవ్వాల్సిందిగా కోరారు. వివరాలు ఇచ్చిన బి ఎల్ వోలే ఫామ్ ను నింపనున్నట్లు వివరించారు. సర్ ద్వారా అర్హులైన ఏ ఒక్కరీ ఓటు తొలగించబడదని, ఇది కేవలం అనర్హులు ఓట్లు అనగా మృతి చెందిన వారు డబుల్ ఓటర్లు షిఫ్ట్ అయిన వారి ఓట్లను మాత్రమే తొలగించడం జరుగుతుందని ప్రతి ఒక్క ఓటరు గ్రహించి సహకరించాలని కోరారు.ఓటర్ ఎలాంటి ఆధారాలు సమర్పించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ ఐ ఆర్ ఉద్దేశ్యం అని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలన్నారు.అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా జూలై 24వ తేదీలోగా అందజేసి రసీదు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని, అభ్యంతరాలు, ఫిర్యాదులు,కొత్త క్లెయిమ్‌లు ఉంటే సమర్పించాలని సూచించారు.అక్టోబర్ 1,2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండలములో ఒక్క అర్హులైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే అధికారుల లక్ష్యమని పేర్కొన్నారు.దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు.ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు. మరణించిన ఓటర్లు,డూప్లికేట్ ఓట్లు,రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.మండలములోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి,తమ వివరాలు అందించాలని పిలుపునిచ్చారు.

విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్రం

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

దేశంలో విద్యా వ్యవస్థ లోపాల వల్ల విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతోందని రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కోటాలో విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విద్యార్థులను కలిసి విద్యా సంస్కరణల కోసం గళమెత్తారని గుర్తుచేశారు. ఇటీవల జరిగిన నీట్ పేపర్ లీకేజీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కోచింగ్ సెంటర్లు, హాస్టళ్ల దోపిడీ భరించలేక, పేపర్ లీకేజీల వల్ల దేశవ్యాప్తంగా 1,000 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం దారుణమన్నారు. కేంద్ర విద్యా బడ్జెట్ కంటే విద్యార్థుల కుటుంబాలు పోటీ పరీక్షల కోసం పెడుతున్న ఖర్చే 3 రెట్లు ఎక్కువగా ఉందన్నారు. విద్యార్థులకు తీరని అన్యాయం చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని, లీకేజీలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర తీరుకు నిరసనగా జూన్ 25 నుండి ఆగస్టు 9 వరకు కాంగ్రెస్ అనుబంధ విభాగాలు, ఎన్ ఎస్ యు ఐ , యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనలు చేపడుతున్నామని, ఆగస్టు 9న



నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డి సి సి ఉపాధ్యక్షులు, కూరగాయల కొమరయ్య, దత్తాత్రేయ గౌడ్,పిల్లి కనకయ్య గారు, పులి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి, చిలుక రమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు వకులాభరణం శ్రీనివాస్, గొట్టే రుక్మిణి, రాగుల జగన్ మంగకిరణ్, గిరిధర్ రెడ్డి, బాల్ లక్ష్మి, సోమల రోజా, వనిత, నాగుల విష్ణు, మిరియాల కార్ శ్రీనివాస్, ఫిరోజ్ పాషా, అరుణ్ చారి, వెంకట్ రెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు రియాజ్, తదితరులు పాల్గొన్నారు

17వ బెటాలియన్‌లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: రాజన్న సిరిసిల్ల జిల్లా లోని 17వ బెటాలియన్ అభివృద్ధి, సిబ్బంది సంక్షేమానికి విధి నిర్వహణ సామర్థ్యాన్ని మరింత పెంపొందిస్తుందని ఏ డి జి పి సంజయ్ కుమార్ జైన్ తెలిపారు .17వ పోలీస్ బెటాలియన్‌లో ఫోర్ట్ వాల్, నార్త్ ఈస్ట్ గేట్, ఆధునిక యూనిట్ జిమ్‌ను అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంజయ్ కుమార్ జైన్ బుధవారం వర్చువల్ ప్రారంభించారు .ఈ సందర్భంగా ఏ డి జి పి మాట్లాడుతూ బెటాలియన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధి సిబ్బంది సంక్షేమంతో పాటు, యూనిట్ జిమ్ ద్వారా పోలీసు సిబ్బంది శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుచుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. బెటాలియన్ పరిసరాల్లో నిర్మించిన ఫోర్ట్ వాల్, నార్త్ ఈస్ట్ గేట్ యూనిట్ భద్రత, సౌందర్యాన్ని పెంపొందించడంతో పాటు సంస్థ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని అన్నారు.ఈ



కార్యక్రమంలో 17వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ సురేష్ బెటాలియన్‌లో సిబ్బంది సంక్షేమం, శిక్షణా కార్యక్రమాలు, ఫిట్‌నెస్ అభివృద్ధికి చేపడుతున్న చర్యలను వివరించారు. బెటాలియన్ సిబ్బందికి శారీరక దృఢత్వం పెంపొందించేందుకు ఆధునిక జిమ్‌ను ఏర్పాటు చేసినందుకు కమాండెంట్ సురేష్ బెటాలియన్ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. లు, ఆర్.ఎస్.ఐ. లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



మహిళ సంఘ భవన నిర్మాణనికి భూమి పూజ

..తంగళ్ళపల్లి లో,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో అరుణోదయ మహిళ సమాఖ్య భవన నిర్మానానికి ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షలు మంజూరు కాగా సర్పంచ్ వేల్పుల రేణుక, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరల్ల నర్సింగం గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రజా ప్రభుత్వ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రతినిధులు,గ్రామపంచాయతీ పాలకవర్గం,మహిళా సమైక్య సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

తహసీల్దార్ రాచకట్ల సురేష్



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే ఎస్ ఐ ఆర్ ఉద్దేశ్యం అని స్థానిక తహసీల్దార్ రాచకట్ల సురేష్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు.బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలన్నారు.అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా జూలై 24వ తేదీలోగా అందజేసి రసీదు తీసుకోవాలని సూచించారు.ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ఓటరు తన పేరు డ్రాఫ్ట్ జాబితాలో ఉందో లేదో పరిశీలించాలని,అభ్యంతరాలు,ఫిర్యాదులు,కొత్త క్లెయిమ్‌లు ఉంటే సమర్పించాలని సూచించారు.అక్టోబర్ 1,2026ను ప్రమాణిక తేదీగా తీసుకుని అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.మండలములో ఒక్క అర్హుడైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే అధికారుల లక్ష్యమని పేర్కొన్నారు.దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు.ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని,ప్రజలకు అవగాహన కల్పించాలని,సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు.మరణించిన ఓటర్లు,డూప్లికేట్ ఓట్లు,రెండు చోట్ల ఓటు ఉన్న వారి వివరాలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.మండలములోని ఓటర్లు అందరూ తమ వద్దకు వచ్చే బీ ఎల్ ఓ లకు సహకరించి,తమ వివరాలు అందించాలని పిలుపునిచ్చారు.

జిల్లాలో సమృద్ధిగా వర్షాలు పడాలని కప్పతల్లి



ఆసిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం మున్సిపల్ పరిధిలోని పదో వార్డు చిన్న బోనాల, భూపతి నగర్ , ముస్తిపల్లి లలో సమృద్ధిగా వర్షాలు కురవాలని కప్పతల్లి ఆటను గ్రామస్తులు నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని విలీన గ్రామలలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు కలిసి సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట ఆడారు. వర్ష దేవతను ప్రార్థించారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి, రైతులు పండించిన పంటలు సమృద్ధిగా పండాలని, చెరువులు, కుంటలు నీటితో నిండాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బోలగం నాగరాజు, రైతులు, మహిళాలలు, యువకులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీరామ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి నోటి ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించారు.దంత వైద్యులు స్నేహ,ఆకాంక్ష,ప్రియాంక విద్యార్థులను పరీక్షించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో డాక్టర్ జగన్మోహన్ రావు,ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,ఉపాధ్యాయులు మహేష్ చంద్ర,ప్రదీప్ రెడ్డి,డెంటల్ అసిస్టెంట్ లత,విద్యార్థులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీంఖాన్ పేట ఆదర్శ పాఠశాలలో గంటల ప్రాతిపదికన భౌతిక శాస్త్రం భోదించుటకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గుడెల్లి అంజయ్య ప్రకటనలో పేర్కొన్నారు.పీజీ,బి ఎడ్ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ నెల 30 లోగా పాఠశాలలో దరఖాస్తు చేయాలన్నారు.జులై 1న ఇంటర్వ్యూ ద్వారా ఉపాధ్యాయ ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు 9 నుండి 12వ తరగతి వరకు భోదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం అత్యంత అవసరమని జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా 3వ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్-2026 కార్యక్రమాన్ని బుధవారం అదనపు ఎస్పీ ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు, ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు, నేర పరిశోధనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు..వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు,సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అదేవిధంగా జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు లభిస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు,సి.ఐ రవి, నాగేశ్వరరావు, రవిందర్, వెంకటేష్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు, ఆర్.ఐ.ఎస్ లు,సిబ్బంది పాల్గొన్నారు

ధర్మపురి విద్యా అభివృద్ధికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చేయూత

కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులతో
పది కోట్ల రూపాయల డిగ్రీ కళాశాల నిర్మాణం
సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో ఉన్నత విద్యా అవకాశాల విస్తరణకు మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద పది కోట్ల రూపాయల వ్యయంతో ధర్మపురిలో నూతన డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి ముందుకు వచ్చింది. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రత్యేక చొరవ ఫలితంగా బుధవారం డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ప్రతినిధులు, జగిత్యాల జిల్లా యంత్రాంగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ ప్రాజెక్టుల ప్రధాన అధికారి ఎ.వి. మురళీకృష్ణ, మానవ వనరుల విభాగం ఉప ప్రధాన మేనేజర్ సూర్యకాంత్ రౌత్, మానవ వనరుల విభాగం సీనియర్ మేనేజర్ ఎస్. సత్యనారాయణ సమక్షంలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాభివృద్ధే సమాజ అభ్యున్నతికి మూలాధారమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల్లో విద్యా మౌలిక వసతుల కల్పన ద్వారా సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. ధర్మపురి, వెల్గటూరు, పెగడపల్లి, గొల్లపల్లి తదితర మండలాలకు చెందిన వేలాది మంది విద్యార్థులకు ఈ డిగ్రీ కళాశాల వరంగా మారనుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుందన్నారు. నూతన కళాశాల భవనం ఆధునిక తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ విద్యా సదుపాయాలతో నిర్మించబడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా యంత్రాంగాన్ని సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంతీయ యువతలో ఉన్నత విద్యపై ఆసక్తి పెరిగి, ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని పేర్కొన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను సామాజికాభివృద్ధికి వినియోగిస్తూ విద్యా రంగానికి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ అందిస్తున్న సహకారం ఆదర్శప్రాయమని పేర్కొంటూ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ చైర్మన్ పర్యవేక్షక డైరెక్టర్ కె. రవి, యాక్సెసరీస్ కాంప్లెక్స్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎం. సత్యనారాయణ, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామమోహనరావు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ హైదరాబాద్ ప్రాజెక్టుల ప్రధాన అధికారి ఎ.వి. మురళీకృష్ణతో పాటు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ యాజమాన్యానికి మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ధర్మపురి ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధుల కింద ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సహకరించిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రతినిధులను మంత్రి ఈ సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల అదనపు కలెక్టర్ రాజాగౌడ్, మంత్రి ప్రత్యేక అధికారి వై.జె. విజయ్ కుమార్, జిల్లా అధికారులు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జీపీలకు చేరని నిధులు..

తహశీల్దార్ హకీంకు సర్పంచ్‌ల ఫోరమ్ వినతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామ పంచాయతీలు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం గ్రామాలకు అందాల్సిన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా కుంటుపడ్డాయి. ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభమైన ప్రస్తుత తరుణంలో, నిధుల కొరత కారణంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. మురుగుకాల్వల పూడికతీత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, దోమల నివారణ చర్యలు వంటి అత్యవసర పనులను కూడా చేపట్టలేని దుస్థితి నెలకొందని సర్పంచ్‌లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీల ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించాలంటూ జగిత్యాల రూరల్ సర్పంచ్‌ల ఫోరమ్ ప్రతినిధులు స్థానిక తహశీల్దార్ హకీంకు వినతి పత్రాన్ని సమర్పించారు. గ్రామాల్లో స్థానిక పన్నుల ద్వారా వచ్చే ఆదాయం అరకొరగానే ఉందని, దానికి తోడు ప్రభుత్వాల నుండి రావాల్సిన చట్టబద్ధమైన నిధులు నిలిచిపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. రిజిస్ట్రేషన్ ఫీజుల్లో గ్రామ పంచాయతీలకు రావాల్సిన వాటా దీర్ఘకాలంగా పెండింగ్‌లో పడిందని, కేంద్ర ఆర్థిక సంఘం జనాభా ప్రాతిపదికన కేటాయించే ఖిట్రైడ్‌ఖి, ఖిఅన్‌టైడ్‌ఖి నిధులు సకాలంలో అందడం లేదని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే గ్రాంట్లు కూడా సక్రమంగా విడుదల కావడం లేదని సర్పంచ్‌లు ఈ సందర్భంగా ప్రభుత్వానికి విన్నవించారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద చేసిన పనులకు సంబంధించిన నిధులు రాకపోవడంతో గ్రామాల్లో అప్పులు చేసి పనులు చేయాల్సి వస్తోందని సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు బి. గంగారెడ్డి, ప్రతినిధులు వంశీ, పి. సతీష్, లక్ష్మి తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుండి గ్రామ ప్రజలను కాపాడాలంటే తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సి ఉందన్నారు. కాబట్టి ఉన్నతాధికారులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంచాయతీలకు రావాల్సిన అన్ని రకాల బకాయి నిధులను వెంటనే విడుదల చేయాలని, క్షేత్రస్థాయిలో సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను పరిష్కరించి గ్రామాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటిన
బీర్పూర్ ప్రాథమిక పాఠశాల

ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ కృషితో
స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయంఅవార్డు

బీర్ పూర్ ప్రభాత వార్త

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రం లోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల జాతీయ స్థాయిలో సత్తా చాటింది. జాతీయ స్థాయిలో ప్రకటించిన 'స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయం' అవార్డుకు ఈ పాఠశాల ఎంపికైంది. స్వచ్ఛత, పచ్చదనం మరియు ఉత్తమ విద్యా ప్రమాణాల అమలులో తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన 10 జిల్లాల్లో జగిత్యాల జిల్లాకు ఈ గౌరవం దక్కడం విశేషం. ఈ పాఠశాలకు జాతీయ స్థాయి గుర్తింపు లభించడంలో ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ కృషి ఎంతో ఉందని అధికారులు కొనియాడారు. ఆయన పర్యవేక్షణలో పాఠశాలలో సానిటేషన్, సోలార్ సిస్టం, విద్యార్థుల కోసం కిచెన్ గార్డెన్, ఫ్లవర్ గార్డెన్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, తడిపొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ నిషేధం వంటి అనేక పర్యావరణ హిత కార్యక్రమాలను పక్కాగా అమలు చేశారు. ఏకో క్లబ్ నిర్వహణ, ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించడం, విద్యార్థుల ప్రవర్తనలో సానుకూల మార్పులు తీసుకురావడంలో సుదర్శన్ అహర్నిశలు శ్రమించారు. ఈ పటిష్టమైన నిర్వహణ కారణంగానే పాఠశాల 91.7 శాతం మార్కులతో జాతీయ స్థాయిలో అర్హత సాధించింది. పాఠశాల సాధించిన ఈ అరుదైన ఘనత పట్ల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, జిల్లా విద్యాధికారి కె. రాము హర్షం వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయ సంఘం నేతలు, మండల విద్యాధికారి సిరూప నాగభూషణం, గ్రామ ప్రజాప్రతినిధులు, పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత పాల్గొన్నారు. అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన సుదర్శన్, ఈ గుర్తింపు తన బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు.



జగిత్యాల వార్త



సాంకేతిక విప్లవం...

దేశంలోనే తొలి 'రూటాజ్ స్మార్ట్ విలేజ్ సెంటర్' ప్రారంభం!

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలోని ప్యాక్స్ వేదికగా, దేశంలోనే తొలి 'రూటాజ్ స్మార్ట్ విలేజ్ సెంటర్' ఆర్ ఎస్ వి సి ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక విప్లవానికి నాబార్డ్ శ్రీకారం చుట్టింది. సహకార వ్యవస్థను బలోపేతం చేస్తూ, రైతుల ఆదాయాన్ని పెంచడం మరియు గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ వినూత్న ప్రాజెక్టును నాబార్డ్ చేపట్టింది. వర్చువల్‌గా ప్రారంభించిన జాతీయ స్థాయి ప్రముఖులుభారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయంతో కలిసి నాబార్డ్ ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని నాబార్డ్ చైర్మన్ శ్రీ శాజీ కె.వి., భారత ప్రభుత్వ ప్రధాన శాస్త్రీయ సలహాదారు డా. అజయ్ కుమార్ సూద్, నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గోవర్ధన్ సింగ్ రావత్ వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. ప్రాజెక్ట్ ప్రత్యేకతలు మరియు లక్ష్యాలునాబార్డ్ గ్రామ్య వికాస్ నిధి జివిఎన్ నుండి ..33.52 లక్షల గ్రాంట్‌తో మూడు సంవత్సరాల కాలానికి (2026-2029) ఈ కేంద్రం ఏర్పాటైంది. హైదరాబాద్‌కు చెందిన కార్నెల్ సాత్‌గురు ఫౌండేషన్ ఈ ప్రాజెక్టుకు సాంకేతిక సహకారాన్ని అందిస్తోంది. ఈ కేంద్రం బీర్‌పూర్ పరిధిలోని ఏడు గ్రామాలకు చెందిన సుమారు 18,000 మంది జనాభాకు సేవలందించనుంది. కేంద్రంలో అందుబాటులో ఉన్న ఆధునిక పరికరాలు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం మరియు ఉత్పత్తి ఖర్చులను తగ్గించడమే ధ్యేయంగా ఈ సెంటర్‌లో అత్యాధునిక పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డీజీఎం శ్రీ సాయి శ్రీనివాస్, డీడీఎం శ్రీ ఎం. దిలీప్ చంద్ర, జిల్లా సహకార అధికారి శ్రీ మనోజ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ భాస్కర్, ఎల్‌డీఎం శ్రీ రామ్‌కుమార్, కే డి సి బ్యాంక్ జీఎం శ్రీధర్ మరియు ఇతర అధికారులు, బీర్‌పూర్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రామచంద్రరావు, డైరెక్టర్లు, సెక్రటరీ తిరుపతి, సిబ్బంది, ప్రగతిశీల రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమానంతరం రైతులతో చర్చలు జరిపి, కేంద్రంలోని సాంకేతిక పరికరాలను ప్రదర్శించారు.

ప్లాస్టిక్ వాడకం వద్దు - పర్యావరణం మనకు ముఖ్యం

నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని కాపాడాలని నేత్ర స్కిన్ హాస్పిటల్ వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల, యాజమాన్యం, సిబ్బంది పిలుపునిచ్చారు. జగిత్యాల లోని నేత్ర స్కిన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమ ంలో వైద్యులు, యాజమాన్యం, సిబ్బంది కలిసి బుధవారం "ప్లాస్టిక్ వాడకం వద్దు - పర్యావరణం మనకు ముఖ్యం" అనే సందేశంతో ప్రజలకు అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాస్టిక్ వ్యర్థాలు నేల, నీరు, గాలి కాలుష్యానికి ప్రధాన కారణమవుతున్నాయని వారు తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా మానుకోవాలని వైద్య నిపుణులు డా.హర్షిణి పెనాల సూచించారు. ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్ర లేదా జూట్ బ్యాగులను ఉపయోగించాలని డా.హర్షిణి పెనాల ప్రజలను కోరారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, చిన్న చిన్న మార్పుల ద్వారా పెద్ద ఫలితాలను సాధించవచ్చని డా.హర్షిణి పెనాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం సంపత్ కుమార్, సుబాన్, వంశీ, సిబ్బంది అలేఖ్య, ప్రణీత, మనోజ, నరేందర్ పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి తమ వంతు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

నూతన కలెక్టరేట్ లో పలు నిర్మాణాలకు శంకుస్థాపన

హాజరైన ఎమ్మెల్యే, మేయర్, సుడా చైర్మన్ కరీంనగర్

కలెక్టరేట్, ప్రభాతవార్త:

శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ కరీంనగర్ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద హెలిప్యాడ్ నిర్మాణం, సర్వీస్ రోడ్డు, హెలిప్యాడ్ కు ప్రవేశ ద్వారం ఏర్పాటు చేసేందుకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. 53 లక్షల రూపాయల సుడా నిధులతో చేపట్టనున్న ఈ నిర్మాణాలకు ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, కూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కొత్త కలెక్టరేట్ నుండి ఈశాన్యం గేట్ వరకు రహదారి అభివృద్ధి పనులు గార్డెన్ సుందరీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ



రెండు పనులను కోటి ఇరవై లక్షలతో చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ నిర్ణీత కాలవ్యవధిలోగా నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. కరీంనగర్ జిల్లా వాసులకు ఇలాంటి మోలిక వసతుల కల్పన ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా, పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, ఆర్ అండ్ బి ఈ నరసింహా చారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై వరద నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు

డ్రైనేజీ వ్యవస్థ నాళాలను పరిశీలించిన కలెక్టర్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

వర్షాకాలం నేపథ్యంలో నగరంలో రోడ్లపై వరద నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.బుధవారం కరీంనగర్ నగరంలోని రాంనగర్, రేకుర్తి, మంచిర్యాల చౌరస్తా, కలెక్టరేట్ సమీపంలోని ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ నాలాలను కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వర్షాకాలంలో వరద నీరు రోడ్లపైకి రాకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. డ్రైనేజీలు, నాలాల్లో వర్షపు నీరు నిరంతరాయంగా ప్రవహించేలా తక్షణ చర్యలు చేపట్టాలని, ఎక్కడా మురుగు లేదా వర్షపు నీరు నిల్వ కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నగరంలోని కీలక జంక్షన్ల వద్ద నీరు నిల్వ కాకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాల్సిన అవసరంపై కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగరపాలక సంస్థ కమిషనర్ చర్చించారు.



జీర్ణాశయ శస్త్రచికిత్సలో విప్లవాత్మక మార్పులు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

జీర్ణాశయ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) వ్యాధుల చికిత్సలో అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని,రోగులకు ఖచ్చితమైన చికిత్సతో పాటు వేగవంతంగా కోలుకునే అవకాశం ఉందని యశోద హాస్పిటల్స్ (సికింద్రాబాద్) సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. ప్రసాద్ బాబు పేర్కొన్నారు. బుధవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ బ్రాంచ్ లో ప్రెస్



మీట్ నిర్వహించి మాట్లాడారు....గతంలో పెద్ద కోతలతో నిర్వహించే సంప్రదాయ శస్త్రచికిత్సల కాలం చెల్లిందన్నారు. ప్రస్తుతం లాపరోస్కోపిక్, రోబోటిక్ సర్జరీ వంటి ఖిమినిమల్లీ ఇన్వేసివ్‌ఖి పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రోగులకు తక్కువ నొప్పి, తక్కువ రక్తస్రావం వేగవంతమైన రికవరీ సాధ్యమవుతుందని వివరించారు.రోబోటిక్ సర్జరీ సాంకేతికతతో త్రిమితీయ హై డెఫినిషన్ దృశ్యాలు, అత్యంత సూక్ష్మ కదలికల నియంత్రణ, చేతుల వణుకును తగ్గించే సదుపాయం ఉండటంతో క్లిష్టమైన ఆపరేషన్లను అత్యంత ఖచ్చితత్వంతో పూర్తి చేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా కాలేయం, క్లోమగ్రంధి (ప్యాంక్రియాస్), పెల్విస్ ప్రాంతాల్లోని సంక్లిష్ట శస్త్రచికిత్సలకు ఇది వరప్రసాదమని పేర్కొన్నారు.జీర్ణాశయ క్యాన్సర్లు, హెర్నియా, గాల్‌స్టోన్స్, స్థూలకాయం వంటి సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించడం ద్వారా ప్రాణాలను కాపాడవచ్చని డా. ప్రసాద్ బాబు సూచించారు. సరైన సమయంలో నిపుణులను సంప్రదించడం ద్వారా చికిత్స సులభతరం అవుతుందని ఆయన స్పష్టం చేశారు.జిల్లా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల రోగులకు కూడా ప్రపంచ స్థాయి జీర్ణాశయ శస్త్రచికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురావడమే యశోద హాస్పిటల్స్ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు జైదీప్ నేత, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

భవానీ శంకరాలయానికి లక్ష విరాళం

కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరంలోని టీఎన్‌జీవోస్ కాలనీ భగత్‌నగర్‌లోని భవానీ శంకర దేవాలయంలో బుధవారం విగ్రహ స్థిర ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మద దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి రూ.1,00 ,116 చెక్కును ఆలయ నిర్వాహకులు, అర్చకులకు అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమ సహకారం ఉంటుందని ఆకుల నరసన్న, ఆకుల నర్మద తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి సమాజంలో సానుకూల వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా ఆకుల నరసన్న పేర్కొన్నారు. భక్తుల సహకారంతో ఆలయం మరింత అభివృద్ధి చెంది ఆధ్యాత్మిక సేవలను విస్తృతంగా అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




పాల ఉత్పత్తిదారుల సంస్థ అధ్యక్షురాలుగా ఎడ్ల లక్ష్మి

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తి దారుల సంస్థ అధ్యక్షురాలుగా ఎడ్ల లక్ష్మి, రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం తెలిపారు. లక్ష్మీపూర్ గ్రామంలోని కరీంనగర్ డెయిరి పాల ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో (ఎంపీఐ) సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా కొట్టే శ్యామల, గడ్డం సుమలత ను సంఘం డైరెక్టర్ గా ఎన్నుకున్నారు. అనంతరం పదిమంది సంఘం డైరెక్టర్లు అందరూ కలిసి అధ్యక్షురాలిగా ఎడ్ల లక్ష్మి, రామచంద్రం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. తమ నియామకానికి సహకరించిన సంఘం డైరెక్టర్లకు, సంఘం సభ్యులకు లక్ష్మి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ యూనిట్ మేనేజర్ సిహెచ్. సుధాకర్, సూపర్వైజర్ జె. కుమారస్వామి, సంఘం కార్యదర్శి జయ రాజు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



మద్యపానం,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కరీంనగర్ రూరల్ ,ప్రభాతవార్త:

మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా మానుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సూచించారు.కరీంనగర్ నగరంలోని అశోక్‌నగర్‌లో ఉన్న మాదకద్రవ్యాల, మద్యపాన వ్యసన విముక్తి కేంద్రాన్ని బుధవారం



కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రం నిర్వపాణ, బాధితులకు అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలపై ఆరా తీశారు. కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, చికిత్స పురోగతిని తెలుసుకున్నారు.వైద్యుల సూచనల మేరకు చికిత్సను పూర్తిగా కొనసాగించి మద్యపానం, మాదకద్రవ్యాల వినియోగాన్ని శాశ్వతంగా మానుకోవాలని సూచించారు. మద్యం, మాదకద్రవ్యాల వ్యసనాల వల్ల వ్యక్తిగత జీవితం మాత్రమే కాకుండా కుటుంబాలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని పేర్కొన్నారు.వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి ఆరోగ్యం, ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని, కుటుంబ సభ్యుల ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు సాగాలని బాధితులకు ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి సరస్వతి, నాగేశ్వరరావు, కేంద్ర నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపం.. కాంట్రాక్టర్ నిరక్ష్యం...

రోడ్డుపై పోసిన కుప్పలు, రాత్రి వేళలో రాకపోకలకు ఇబ్బందులు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూరు మండలంలోని వెల్ది గ్రామంలో ప్రధాన రహదారిపై తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులో భాగంగా కంకర కుప్పలను రోడ్డుపై పోసి, చదును చేయకపోవడంతో వాహనాదారులు బుధవారం రాత్రివేళ ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లింగాపూర్ నుండి లక్ష్మీపూర్ వరకు తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. వెల్ది బస్టాండ్ నుండి లక్ష్మీపూర్ వెళ్లే ప్రధాన రహదారి అయినా గ్రామ సరిహద్దు వరకు సుమారు పది కంకర కుప్పలను రోడ్డుపై పోసి అలాగే ఉంచారు. రోడ్డుపై పోసిన కంకర కుప్పలను చదును చేయకపోవడంతో ఆర్టీసీ బస్, పలు వాహనాదారులు రాత్రి వేళలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే సమస్యపై సంబంధిత కాంట్రాక్టర్ కు, ఆర్ అండ్ బి అధికారికి గ్రామస్తులు ఫోన్ చేస్తే నిరక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆరోపించారు. రాత్రివేళ రోడ్డుపై ఉన్న కంకర కుప్పలు ఏర్పడక లక్ష్మీపూర్ కు వెళ్లే ద్విచక్ర వాహనం దారుడు కుప్పపై నుండి కింద పడ్డాడని పలు గాయాలయాన్ని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారుల పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల నిరక్ష్యంతో కారణంగా ప్రజలు ఇబ్బందులు పడ్డామని తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డుపై ఉన్న కంకర కుప్పలను చదును చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఉమ్మడి జమ్మికుంట మండల ప్రజల ఇసుక కొరత తీర్చాలి.....

ప్రభుత్వం ఇసుక సరఫరా విధానం సులభతరం చేయాలి....

సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు దరుగుల రాకేష్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

ఇండ్లు నిర్మించుకుంటున్న సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజల గోడు ప్రభుత్వం పట్టించుకోవాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకి, స్వంతంగా ఇల్లు నిర్మించుకుంటున్న వారికీ సకాలంలో ఇసుక దొరికే విధంగా తెలంగాణ ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సత్వరం స్పందించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు దరుగుల రాకేష్ తెలంగాణ ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను కోరారు. "గుండె నిండా పాలు ఉన్న బిడ్డలకి అందించలేని తల్లి బ్రతుకు దేనికి అని తల్లడిల్లే" సామెతను నిజం చేయద్దు అని అన్నారు.ప్రకృతి ప్రసాదం అయిన మానేరు వాగు పక్కనే ఉన్న ఉమ్మడి జమ్మికుంట మండల ప్రజలకి ఇసుక దొరకపోవడం దురదృష్టం అని అన్నారు. ఇసుక దొరకక ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను మధ్యలోనే ఆపివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ముందుకు సాగాలంటే సరియైన పూర్తి పారదర్శక పద్ధతిలో సకాలంలో ఇసుక ప్రజలకి దొరికేలా ప్రభుత్వ అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఇల్లు నిర్మించుకుంటున్న ప్రజల తిప్పలు తీర్చాలని ఆయన డిమాండ్ చేశారు.



6,22,30వ వార్డులను సందర్శించిన మున్సిపల్ చైర్మన్...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 6,22,30 వ వార్డులను బుధవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సందర్శించారు. ప్రస్తుతం కురుస్తున్నటువంటి వర్షాలకు గాను



హౌసింగ్ బోర్డ్ కాలనీ,అంబేద్కర్ కాలనీ నాయిని చెరువు పరిసరాలను పరిశీలించి వరద ముంపుకు గురికాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ వర్షకాలం దృష్ట్యా ప్రధాన సమస్య అయిన వరద నీరు వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాలకవర్గం అనునిత్యం పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటామని పట్టణ ప్రజలకు వర్షకాలంలో ఇబ్బందులు ఏర్పడితే టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి రాము,చందా రాజు,శ్రీపతి స్వర్ణలత, నరేష్ గౌడ్,మంద రాజేష్, బోళ్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

వీణ వంక మండలం లో ఘనంగా మొహర్రం వేడుకలు.

వీణ వంక,ప్రభాస్తవార్త:

వీణవంక మండలము లో నీ పొతిరెడ్డి పల్లి,నర్సింగాపూర్, మామిడాలపల్లి,కనపర్తి,రామకృష్ణాపూర్ తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలో భాగంగా బుధవారం ముస్లిం సోదరులు పీ రీ ల ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు పీ రీ లను ఆలింగనం చేసుకుని కానుకలు సమర్పించారు.



కమలాపూర్‌లో కాంగ్రెస్ హవా:

భారీ చేరికలతో బీజేపీ, బీఆర్ఎస్‌కు షాక్

కార్యకర్తలకు అండగా నేనుంటా.

వోడితల ప్రణవ్ భరోసా.

ప్రభాత వార్త,కమలాపూర్:

"కార్యకర్తలకు అండగా నేనుంటా" అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ భరోసా ఇచ్చారు. బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన వందలాది మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మటన్ కుమారస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రణవ్ కి కాంగ్రెస్ నాయకులు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారికి ఆయన స్వయంగా కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, "పదేళ్లుగా ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం" అని స్పష్టం చేశారు."రైతు, ప్రజా సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్‌గా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిలిచింది. ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు నీడ, సన్నబియ్యంతో ఆకలి తీరుస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే" అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు గుప్పిస్తూ, "పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేని వారు ఇప్పుడు అధికారంలోకి వస్తే చేస్తామంటున్నారు. బీఆర్ఎస్ మునిగిపోయిన నావ. అధికారంలోకి వస్తామని కలలు కంటున్నారు, అది భ్రమ మాత్రమే" అని ఎద్దేవా చేశారు."హుజూరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. ఇదే స్ఫూర్తి నియోజకవర్గం అంతటా కొనసాగుతుంది. ఇక హుజూరాబాద్‌లో, కమలాపూర్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే" అని ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డిని టార్గెట్ చేస్తూ, "ఎమ్మెల్సీగా, విప్‌గా, ఎమ్మెల్యేగా హుజూరాబాద్, కమలాపూర్ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాలి" అని డిమాండ్ చేశారు. మహిళల అభివృద్ధే



లక్ష్యంగా మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని, నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

ఓటరు జాబితా సవరణపై దిశానిర్దేశం

అనంతరం పార్టీ నాయకులతో సమావేశమైన ప్రణవ్, ఓటరు జాబితా సవరణపై బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "ప్రతి ఓటు చాలా విలువైనది. ఇతర రాష్ట్రాల్లో జరిగినట్టుగా ఇక్కడ ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ నాయకులు బాధ్యత తీసుకోవాలి. సర్‌పై ఇప్పటికే అవగాహన కల్పించాం, దాన్ని పకడ్బందీగా అమలు చేయాలి" అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన వధూవరులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ పట్టణంలోని ఎస్.ఆర్ గార్డెన్ లో బుధవారం జరిగిన పోరెడ్డి కిషన్ రెడ్డి కుమారుడు ప్రదీప్ చందర్ రెడ్డి కావ్య ల వివాహ కార్యక్రమానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కౌన్సిలర్ గందె శ్రీనివాస్, కన్నూరు సత్యనారాయణ రావు, నరసింహ రెడ్డి, పేరాల రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.





మహిళా సాధికారత తెలుగు అసోసియేషన్ కోఆర్డినేటర్ గా చెల్పూర్ సర్పంచ్..

జమ్మికుంట / హుజూరాబాద్, ప్రభాతవార్త:

మహిళల అభివృద్ధే ధ్యేయంగా స్థాపించిన సంస్థ మహిళా ఎంపవర్మెంట్ తెలుగు అసోసియేషన్, గత నలభై సంవత్సరాలుగా హనుమండ్ల ఝాన్సీ రెడ్డి పేద, వెనకబడిన మహిళల అభివృద్ధే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఈ సంస్థ ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, లైబ్రరీలు కట్టించి సేవ చేస్తున్నారు. అదే



ఉద్దేశంతో ఇపుడు మన రాష్ట్రంలోని మహిళల విద్య, వైద్యం, ఆర్థికంగా, సామాజికంగా, సేవా రంగాలలో ఎదగాలనే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థకు మన హుజూరాబాద్ మండల కోఆర్డినేటర్ గా విద్యావంతురాలు, చెల్పూర్ గ్రామ సర్పంచ్, సమాజ సేవ చేయాలనే సంకల్పం కలిగిన వ్యక్తి వంతడుపుల కస్తూరి ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ పట్టణంలోని జూబ్లీ కన్వెన్షన్ హాల్లో జరిగిన అవగాహన సదస్సుకు సర్పంచ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, శిక్షణ, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని, మహిళల అభివృద్ధి కోసం చక్కటి వేదికను ఏర్పాటు చేసిన ఝాన్సీ రెడ్డి అభినందిస్తూ కోఆర్డినేటర్ అందరు సేవ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ మన హుజూరాబాద్ మండలంలో చదువుకోవటంలో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ప్రతి అమ్మాయికి చేయూత, ప్రతి మహిళ అన్ని రంగాలలో ఎదగడానికి నా వంతు కృషి చేస్తానని, మహిళలకు ఏ ఆపద వచ్చిన ముందుంటానని తెలియజేశారు. కోఆర్డినేటర్ గా ఎన్నికైన సర్పంచ్ కస్తూరిని మండల నాయకులు, ప్రజలు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి.....

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిడిసి కమిటీ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంతో పాటు చుట్టు పక్కన ఉన్న గ్రామీణ ప్రాంత విద్యార్థులు జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిపిడిసి(కాలేజ్ ప్లానింగ్ డెవలప్మెంట్ కమిటి) సభ్యులు కోరారు. కళాశాలలో బుధవారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.రమేష్ అధ్యక్షతన సిపిడిసి కమిటి సమావేశం జరిగింది. కళాశాల అభివృద్ధి నూతన కోర్సులు, మోళిక వసతులు, తదితర అంశాలపై చర్చించారు. కళాశాలలోని వసతులు, అధ్యాపకుల సేవలు, భోదన, కళాశాల ప్రగతి పట్ల కమిటి సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే కోర్సులు , మోళిక వసతులు, డిజిటల్ లైబ్రరీ , కంప్యూటర్ ల్యాబ్, టిఎస్కేసి సెంటర్, అనుభవం, అర్హత గల అధ్యాపకులు ఉన్నారని ఈ అవకాశాలనువిద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిడిసి సభ్యులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, మొలుగూరి సదయ్య, టంగుటూరి రాజ్‌కుమార్ , ఆకుల రాజేందర్, ఎండి అన్వర్ బాబు, మైస మహేందర్, డాక్టర్ ఓదెలు కూమార్, డాక్టర్ గణేష్ పాల్గొన్నారు.



40 లక్షల టన్నుల బొగ్గు ఎక్కడ?

నిల్వలు చూపించేందుకు యాజమాన్యం సిద్ధమా: మిర్యాల రాజిరెడ్డిగోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణిలో 40 లక్షల టన్నుల బొగ్గు నిల్వలపై తాము లేవనెత్తుతున్న ప్రశ్నలకు యాజమాన్యం స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకుంటోందని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి ఆరోపించారు. గోదావరిఖనిలోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.40 లక్షల టన్నుల బొగ్గు ఏమైందని ప్రశ్నించగానే యాజమాన్యం ఉలిక్కిపడుతోందని, వాస్తవాలను వెల్లడించాల్సిన అధికారులు స్పష్టత ఇవ్వకుండా ప్రెస్‌మీట్లతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. బొగ్గు రవాణాలో అక్రమాలు జరిగాయని తాము ఎక్కడా ఆరోపించలేదని, అయితే నిల్వల లెక్కల విషయంలో తీవ్ర సందేహాలు వ్యక్తం చేస్తున్నామని చెప్పారు.ఈ అంశంలో జరిగిన తప్పిదాలు దేశంలో సంచలనం సృష్టించిన పలు ఆర్థిక కుంభకోణాలను తలపిస్తున్నాయని రాజిరెడ్డి వ్యాఖ్యానించారు. అసలు సమస్యను పక్కదారి పట్టించేందుకు సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.బొగ్గు పక్కదారి పట్టలేదని చెబుతున్న అధికారులు సంబంధిత నిల్వలను బహిరంగంగా చూపించేందుకు సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. నిల్వలపై పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.సదరు బొగ్గు నిల్వల ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్లు, పన్నులు, కోల్ సెస్, సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధుల రూపంలో వందల కోట్ల రూపాయలు చెల్లించారని పేర్కొన్నారు. అందువల్ల ఈ అంశంపై పూర్తి పారదర్శకత అవసరమన్నారు.కొన్ని కార్మిక సంఘాలు ఎర్రజెండా సంఘాలమని చెప్పుకుంటూనే యాజమాన్యానికి వత్తాసు



పలకడం విచారకరమని విమర్శించారు. బొగ్గు నిల్వలపై ప్రశ్నించాల్సిన వారు తమపై విమర్శలు చేయడం ద్వారా కార్మికులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.40 లక్షల టన్నుల బొగ్గు అంశాన్ని ప్రస్తావించడం వల్ల సింగరేణి ప్రతిష్ట దెబ్బతింటుందని చెప్పడం సరైన వాదన కాదన్నారు. సంస్థను ప్రైవేటీకరణ దిశగా నడిపించే ప్రమాదాలపై తాము హెచ్చరిస్తున్నామని, సంస్థే లేకపోతే ప్రతిష్ట అనే ప్రశ్నకు అర్థం ఉండదని వ్యాఖ్యానించారు.సింగరేణి ప్రైవేటీకరణకు అనుకూలంగా కొందరు అధికారులు వ్యవహరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేశారు. గుర్తింపు కార్మిక సంఘాలు యాజమాన్యానికి మద్దతు ఇవ్వడం మానుకుని కార్మికుల సంక్షేమం, వైద్య సదుపాయాలు, మెడికల్ బోర్డు నిర్వహణ వంటి సమస్యలపై దృష్టి సారించాలని కోరారు.ఈ సమావేశంలో టీబీజీకేఎస్ అధికార ప్రతినిధి పర్లపెల్లి రవి, ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్, చల్వూరి సతీష్, ఇందూరు సత్యనారాయణ, జనగామ మల్లేష్, కొండ్ర అంజయ్య, రొడ్డ సంపత్, పల్లె సురేందర్, మాసాడి సాయిచరణ్, రహమాన్, పులిపాక శంకర్, మురళీకృష్ణ, దండే రవి, సంతోష్, శ్రీనివాస్ రెడ్డి, సునీల్, రవీందర్, సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోని కాంగ్రెస్

బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని బిజెపి పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, రాష్ట్ర ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, రామగుండం బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కందుల సంధ్యరాణి విమర్శించారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి కలెక్టర్ సీసీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సమస్యలను విస్మరించి వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్ పాలనలో అన్నదాతకు కన్నీటి వ్యవసాయం మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా ఈ ప్రభుత్వం నిలబెట్టుకోలేదన్నారు. గత ప్రభుత్వం ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని నమ్మబలికి, అధికారంలోకి వచ్చాక రకరకాల ఆంక్షలతో రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. ఎన్నికల ముందు రైతు డిక్లరేషన్‌లో ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి, ఇప్పుడు బోనస్ ఎగ్గొట్టి ఆ మాటలను బోగస్ చేసిందని, సన్నాలలో 36 రకాలకు గాను కేవలం 7 రకాలకే పరిమితం చేసిందని విమర్శించారు. అందుకే బిజెపి పెద్దపల్లి జిల్లా పక్షాన 36 రకాల సన్నాలకు బోనస్ ప్రకటించాలని, ముఖ్యంగా జిల్లాలో సాగు చేస్తున్న 1224 రకం సన్నాలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా నిధులను కూడా రెండు ఎకరాలకే పరిమితం చేశారని, గతంలో ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి ఎకరానికి సంవత్సరానికి 12,000 రూపాయలు ఇచ్చే పెట్టుబడి సాయాన్ని, బిజెపి డిమాండ్ మేరకు ఎకరానికి 15,000 రూపాయలకు పెంచి అందించాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించడమే కాకుండా రైతు ఉత్పత్తి ఖర్చుపై కనీసం 50 శాతం లాభం వచ్చేలా ధరలు నిర్ణయిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలో వసతులు కల్పించడంలో విఫలమై తరుగు పేరుతో 5 కిలోలు, హమాలీ, లోడింగ్ చార్జీల పేరుతో రైతులను దోచుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 5 సార్లు రైతు భరోసా నిధులు అందించాల్సి ఉండగా ఇప్పటివరకు 3 వ సారికి మాత్రమే పరిమితం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు భీమా ప్రీమియం చెల్లించకపోవడం వల్ల ఎలఐసీ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌ను నిలిపివేసిందని తెలిపారు. నిధులు చెల్లించకపోవడం వల్ల మరణించిన రైతుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, ప్రభుత్వం వెంటనే రైతు భీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిలవేరు ఓదెలు, భూషణవెన శ్రీనివాస్ గౌడ్, ఎర్రోళ్ల రాములు, కొమ్ము తిరుపతి, శనిగరపు రమేష్, గర్రెపల్లి నారాయణ స్వామి, కంకణాల జ్యోతిబాసు, మోర మనోహర్, రాజేంద్ర ప్రసాద్, కోమిరిశెట్టి రమేష్, ప్రమోద్, ముస్త్యాల సంతోష్, ఫహీమ్, ఉనుగొండ తిరుపతి, కోళ్ల సుధాకర్, బండ కరుణాకర్, జెట్టి రాజు, నక్క శ్రీనివాస్, గొట్టాముక్కుల శ్రీనివాస్, మంథని కృష్ణ, విజయ్, కావేటి రాజగోపాల్, యాలంకి రాజు, సదయ్య, ఇరుగురాల బాను చేందర్, కొప్పుల శ్రీనివాస్, బొల్లం అనిల్, పెరక పల్లవి, నూనెటి వెంకటేష్, మిట్టపల్లి వెంకటేశం, మల్లారెడ్డి, మేరుగు శ్రీనివాస్, బొంకురి సాగర్, కూడిక్యల నితిన్, గండు అనిల్ పాల్గొన్నారు.

ఘనంగా బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

పాల్గొన్న పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలంలోని ములసాల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ భూలక్ష్మి మహాలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని గ్రామదేవతలను దర్శించుకున్నారు. గ్రామ ప్రజల శ్రేయస్సు, సుఖసంతోషాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ శాసనసభ్యులకు గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రజల ప్రేమాభిమానాలు, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ తనకు కొండంత బలమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములసాల గ్రామ సర్పంచ్ జూపాక వెంకటేష్ శ్వేతా, మాజీ ఎంపీటీసీ మందల రాంరెడ్డి సరోజన, బీ ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షుడు కోరే విజయ్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక భరోసా

జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు దీర్ఘకాలిక భరోసా అని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ అధికారి (డి.హెచ్.పి.ఓ.) గడ్డం శ్యామ్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సాంప్రదాయ పంటలతో పాటు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే ఆయిల్‌పామ్ సాగును విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఆయిల్‌పామ్ ఒక వాణిజ్య పంటగా రైతులకు దీర్ఘకాలం పాటు నెల నెలా జీతం మాదిరిగా ఆదాయాన్ని అందించే విశిష్టత కలిగి ఉందని తెలిపారు. ఆయిల్‌పామ్ తోటలు నాటిన తర్వాత సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే 4 వ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని వివరించారు. అనంతరం ప్రతి నెలా తాజా పండ్ల గుత్తులు (ఎఫ్ఎఫ్బీలు) కోతకు రావడంతో రైతులకు నిరంతర ఆదాయం లభిస్తుందన్నారు. మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గుల ప్రభావం తక్కువగా ఉండటంతో పాటు ప్రభుత్వం, ఆయిల్‌పామ్ కంపెనీల సహకారంతో పంటకు భరోసా లభిస్తుందని స్పష్టం చేశారు.

నల్లనీరు వృధా చేస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



నల్లనీరు వృధా చేస్తే చర్యలు తప్పవు అని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య హెచ్చరించారు. బుధవారం పెద్దపల్లిలో నెల రోజులపాటు చేపట్టే శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆయన 8, 9 వార్డుల్లో పర్యటించారు. అక్కడ జరుగుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పనులను, మంచినీటి పైప్ లైన్ లీకేజ్ పనులను మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు ఆదేశాల మేరకు శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పట్టణ ప్రజలు నల్ల నీరు వృధా చేయకూడదని, ప్రతి వార్డులో రోజువారీగా నల్లనీరు అందించడం జరుగుతుందని వివరించారు. ఇళ్లకు నీరు సరిపోయిన తరువాత నల్లాను బంద్ చేయాలని, చాలా చోట్ల వృధాగా రోడ్డు పైన వదిలి పెడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇళ్ల నుంచి వచ్చే చెత్తను మురికికాలువల్లో వేయవద్దని కోరారు. అలాగే పట్టణంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు చాలా వరకు పెండింగ్ ఉన్నాయని, పెండింగ్ ఉన్న ఇళ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాదిమ్, ఫర్హానాజ్ సల్మాన్ ఖాన్, వార్డ్ ఆఫీసర్ సంజీవ్, శానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి, జవాన్ జయరాజ్, వేణు లాల్, ఎలక్ట్రిషియన్లు నరేష్, రసూల్, ఆర్పీలు సుమాంజలి, ఫర్హానా, శానిటేషన్ సిబ్బంది దొడ్డే బాబు, బడుగు శేఖర్, ఆశంపల్లి ఎల్లమ్మ, కొత్తూరి పద్మ, వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

పిట్టలఎల్లయ్యపల్లిలో అక్షరాభ్యాసం

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సరస్వతి పూజ అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి అక్షరాలు రాయించారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సర్పంచ్ పిట్టల రవికుమార్ ప్రధానోపాధ్యాయులు సంతోష్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు రాలు సుమలత గ్రామ కార్యదర్శి అమూల్య ప్రీ ప్రైమరీ బోధకురాలు పద్మ మానస విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

చొప్పదండి వార్త

అభివృద్ధి.. సంక్షేమం ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో ముందుకు సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండల పరిధిలోని రెవెల్లిలో మాల సంక్షేమ సంఘం భవనానికి 5లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉండి, అన్ని వర్గాల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో పలు ప్రభుత్వ పథకాలు అమలు పరచుతూ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళుతుందన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి వారికే సేవ చేయడమే కర్తవ్యంగా ముందుకు సాగుతామని సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

కొండగట్టు అంజన్న నిత్యాన్నదాన సత్రంకు లక్ష విరాళం

మల్యాల /ప్రభాతవార్త



కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి నిత్యాన్నదాన సత్రం కు బుధవారం కూకట్‌పల్లి కి చెందిన రంగ ధ్రువన్ పొన్నాల రూ1 లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. అంజనారెడ్డికి విరాళ చెక్కును అందజేశారు. ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు నిత్యం అన్నప్రసాదం అందించే ఈ కార్యక్రమం కు భక్తుల విరాళాలు సహకారం ఎంతో కీలకమని ఈఓ అంజనారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు విరాల దాతకు కృతజ్ఞ తలు తెలియజేసి, స్వామివారి ప్రసాదం ఆశీర్వచనాలను అందజేశారు. టెంపుల్ సూపరెంటెంట్ సునీల్ టెంపుల్ ఇన్స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు,

బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

మల్యాల,/ ప్రభాతవార్త

మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గంజికుంట లో బుధవారంమహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల హక్కుల చట్టాలు బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ అధికారి పడాల సురేష్ , మల్యాల ఎస్ఐ సందీప్, మాట్లాడుతూ, బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు, .బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని అందుకు 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని అవగాహన కల్పించారు, అంతేకాకుండా 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం 112, మహిళల కోసం 181 సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు, అనంతరం బాల్య వివాహాల పోస్టర్ ఆవిష్కరించారు, కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి, ఉప సర్పంచ్ ముత్యం రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శేఖర్, అంగన్వాడీ టీచర్స్, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ టీం సభ్యులు పాల్గొన్నారు,



చొప్పదండి సర్కిల్ పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన సిపి గౌస్ ఆలం

మొక్కలు నాటిన సిపి

సీఐ, ఎస్ఐల పనితీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సి పి

చొప్పదండి,ప్రభాతవార్త:



వార్షిక తనిఖీల్లో భాగంగా సీపీ గౌస్ ఆలం, ఐ పీ యస్ జిల్లాలోని చొప్పదండి వలయాధికారి కార్యాలయాన్ని బుధవారం రాత్రి సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వలయాదికారి (సీఐ) కార్యాలయంలోని పలు ఫైళ్ళను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేసుల వివరాలను, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్లో ఉంచకుండా సత్వర పరిష్కారాలు చేయాలని సిఐఎస్ఐలను ఆదేశించారు. సి ఐ, ఎస్సైల పనితీరుపై సంత్రుప్తి వ్యక్తం చేశారు. అనంతరం సిఐ కార్యాలయం ఆవరణలో మొక్కలను సిపి గౌస్ ఆలం నాటారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో మొక్కలు నాటారు. సీపీ వెంట రూరల్ ఏసీపి విజయ్ కుమార్, సీఐ ప్రదీప్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేశ్ రెడ్డి, రామడుగు ఎస్సై కే రాజు, గంగాధర ఎస్సై బి . వంశీ కృష్ణదితరులు ఉన్నారు .

పెద్దపుల్ల వేషాలతో అలజడులు సృష్టిస్తే కేసులు తప్పవు

మల్యాల ఎస్ఐ సందీప్

మల్యాల /ప్రభాతవార్త





మొహరం వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, వేడుకల సందర్భంగా యువకులు పులి వేషధారణ లో అలజడులు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మల్యాల ఎస్ఐ సందీప్ అన్నారు, మండలం లో వేడుకలను భక్తి భావంతో, ప్రశాంతంగా జరుపుకోవాలని ఇప్పటికే తెలియజేయడం జరిగిందని, పెద్దపులి వేషధారణలో డీజేలు, టపాకాయల శబ్దాలతో ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామని కూడా ఆయన హెచ్చరించారు, ప్రజలకు ఇబ్బంది కలిగించేలా మద్యం సేవించి, రోడ్లపై అర్ధరాత్రి వరకు పెద్ద పులులు వేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపా రు, అనవసరంగా అల జడులు సృష్టించి పోలీస్ కేసుల పాలు కాకుండా, శాంతియుత వాతావరణం లో మొహర్రం వేడుకలను జరుపు కొని పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై సందీప్ కోరారు,

అమరులైన ఓటర్లను జాబితలో లేకుండా ఉండేందుకే సర్వే

చొప్పదండి,ప్రభాతవార్త,



భారత ఎన్నికల సంఘం అర్హులైన పౌరులను ఓటర్ల జాబితాలో చేర్చి అనర్హుల జాబితాలో లేకుండా ఉండేందుకే జూన్ 25, 262026 నుండి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) నిర్వహిస్తున్నందున బుధవారం గుమ్లాపూర్ క్రాస్ రోడ్ నుండి అంబేద్కర్ విగ్రహంవరకు 2కె రన్ లో ప్రజాప్రతినిధులు మున్సిపల్ ఛైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ ఛైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్, కనుమల్ల రాజశేఖర్, వడ్లూరి అనూష శ్యాంసుందర్, ఓలుగోతుల సురేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, తహసీల్దార్ పి.నవీన్ కుమార్, మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చందు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డీలర్లు ప్రభుత్వం సూచించిన ఏడు సన్న రకాలను అందుబాటులో ఉంచుకోవాలి

డివిజన్ సహాయ సంచాలకులు ప్రియదర్శిని

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని బుధవారం చొప్పదండి మండలం విత్తన డీలర్లకు ప్రభుత్వం సూచించినటువంటి ఏడు రకాల సన్న రకాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. రైతులకు వారికి అనుకూలమైన ప్రభుత్వం సూచించిన సన్న రకం వరి విత్తనాలు బి పి టి5204, ఆర్ ఎన్ ఆర్ 15048, కె ఎన్ ఎం 1638, హెచ్ ఎం టి, కె ఎన్ ఎం 7715, డబ్ల్యు జి ఎల్44, జై శ్రీరామ్, పప్పు దినుసు విత్తనాలు, నూనె గింజ పంట విత్తనాలు, కూరగాయ విత్తనాల, నానో యూరియా, నానో డి ఏ పి సప్లై చేయాలని తెలపడం జరిగినది. ఈ విత్తనాలు రైతులకు ఇచ్చినప్పుడు రసీదులు కూడా అందజేయాలని తెలిపారు.

అనారోగ్యంతో ఉన్న భక్తుడిని ఆసుపత్రికి తరలించిన ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్

మల్యాల/ప్రభాత వార్త ప్రముఖ పుణ్యక్షేతం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో బుధవారం 60 ఏళ్ల ఓ భక్తుడు తీవ్ర అనారోగ్యంతో అపస్మారక స్థితిలో ఉండగా గమనించిన అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం అందించి జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, వివరాలలోకి వెళ్తే, హుజూరాబాద్ శాలపల్లి ఇంద్రనగర్ కు చెందిన దుబాసి సాయిలు అనే వృద్ధుడు అనారోగ్యంతో గత 2 సంవత్సరాలుగా అంజన్న ఆలయంలో ఉంటూ ఆరోగ్యం కుదుటవడగా భిక్షాటన చేసుకునేవాడు, బుధవారం ఆకస్మాత్తుగా నోటి నుండి రక్తం రావడానికి గమనించి తోటి భక్తులు వెంటనే ఏ ఎస్ ఐ కి సమాచారం అందించారు, దీంతో స్పందించిన ఏఎస్ఐ శ్రీనివాస్ భక్తుడు కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, చికిత్స కోసం అంబులెన్స్ లో పంపించాడు,

విద్యారంగంలో సమూల మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి కృషి

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడలో ఆల్ఫోర్స్ పాఠశాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త





విద్యారంగంలో సమూల మార్పులకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. బుధవారం వేములవాడ తిప్పాపూర్ లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన పాఠశాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా కనీస మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.వేములవాడ పట్టణంలో ఆల్ఫోర్స్ విద్యా సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయమని ,ప్రైవేట్ విద్యాసంస్థలు కేవలం లాభాపేక్షతో కాకుండా సామాజిక బాధ్యతతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకూడదన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కొండా దేవయ్య తోపాటు కౌన్సిలర్లు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన మంచినీటితోనే వ్యాధులు దూరం

ధాన్యం అక్రమాలపై విచారణ చేపట్టాలి

వేములవాడ నియోజకవర్గ బిజెపి ఇంచార్జి వికాస్ రావు

చందుర్తి / ప్రభాతవార్త



స్వచ్ఛమైన(శుద్ధ జలం) నీటితోనే వ్యాధులు దూరమవుతాయని బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్, ప్రతిమ ఫౌండేషన్ అధినేత చేన్నమనేని వికాసరావు అన్నారు, చందుర్తి మండలం సనుగుల గ్రామంలో గంగిరెద్దుల కాలనీలో సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు స్వచ్ఛమైన తాగునీరు అత్యంత అవసరమని తెలిపారు, కలుషిత నీటి వల్ల వ్యాపించే వ్యాధులను నివారించడంలో శుద్ధమైన మంచినీరు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలంటే సురకితమైన తాగునీటి వినియోగం తప్పనిసరి అని, మంచి నీటి అందుబాటుతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగువడతాయని వివరించారు.వర్షాకాలంలో తాగునీటిని తప్పనిసరిగా శుద్ధి చేసి వినియోగించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని సూచించారు. జ్వరం, విరేచనాలు, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని, స్వీయ వైద్యం కంటే వైద్యుల సలహాలు పాటించడం మంచిదని అవగాహన కల్పించారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి యువకుడు, యువతి స్కిల్ డెవలప్మెంట్‌పై దృష్టి సారించి ఉపాధి అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గంగిరెద్దుల కాలనీలోని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. వేములవాడ నియోజకవర్గం లో ధాన్యం కుంభకోణం వ్య విచారణ చేపట్టాలని, ధాన్యం కుంభకోణానికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మెకిలే విజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మార్త సత్తయ్య, మాజీ సెస్ డైరెక్టర్ అల్లాడి రమేష్, వేములవాడ అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు, శేఖర్, పరమేష్ నాయకులు రాకేష్, సంతోష బాబు, మేకనపల్లి మల్లేశం, దేవయ్య, ఎగోలపు గణేష్, సురేష్, రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతి నాయక్, రవి నాయక్, బండెల వెంకటేష్, సాగర్, గడిగుప్పుల జీవన్, మర్రి రాజు, శ్రీనివాస్ రెడ్డి, పెరిక రంజిత్, రాజేశం, జక్కుల తిరుపతి, మర్రి మల్లేశం, మోత్కుపల్లి రాజశేఖర్ ప్రతిమ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ వార్త


మర్రిగడ్డ, కిష్టంపేట గ్రామాలకు శుద్ధ జల కేంద్రాల మంజూరు

చందుర్తి/ ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ, కిష్టంపేట గ్రామాలకు వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఎస్ డిఎఫ్ నిధుల ద్వారా ఒక్కొక్క వాటర్ ప్లాంట్ కు 3 లక్షల రూపాయలు మంజూరైనట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, మర్రిగడ్డ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి, కిష్టంపేట సర్పంచి మోకినపల్లి దేవరాజు లు తెలిపారు, బుధవారం వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతుండగా ప్రజలకు స్వచ్ఛమైన శుద్ధ జలాలను అందించేందుకు ఎమ్మెల్యే ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు, ఒక్కొక్క గ్రామానికి మూడు లక్షల చొప్పున ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, గ్రామ పాలకవర్గాలు కృతజ్ఞతలు తెలిపారు.

మానవ హక్కుల పరిరక్షణకు గడ్డం చంద్రారెడ్డి ముందడుగు

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలానికి చెందిన సామాజిక కార్యకర్త గడ్డం చంద్రారెడ్డి ఎన్‌హెచ్ఆర్‌సీ (నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) వేములవాడ రూరల్ మండల చైర్మన్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రాన్ని అందజేశారు.సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న గడ్డం చంద్రారెడ్డికి ఈ పదవి రావడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రారెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో మానవ హక్కుల పరిరక్షణ, మహిళలు, బాలల హక్కుల సంరక్షణ, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి అన్యాయం జరిగినా వారి తరఫున నిలబడి న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు.

డీ సీ హెచ్ ఎస్ బదిలీ రద్దు ప్రజా విజయం

బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్

జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల డీ సీ హెచ్ ఎస్ శ్రీధర్‌కు ఘన సన్మానం



పెద్దపల్లి, ప్రభాతవార్త: జిల్లా ఆసుపత్రుల డీ సీ హెచ్ ఎస్ బదిలీ రద్దు ప్రజా విజయం అని బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల డీ సీ హెచ్ ఎస్మ్ డాక్టర్ శ్రీధర్ బదిలీ రద్దు చేసి యథావిధిగా పెద్దపల్లిలోనే కొనసాగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్ ఆధ్వర్యంలో శ్రీధర్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండి సతీష్ మాట్లాడుతూ శ్రీధర్ బదిలీ రద్దు కావడం పెద్దపల్లి జిల్లా ప్రజల విజయమని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తోందని చెప్పారు. శ్రీధర్ నాయకత్వంలో ఆసుపత్రిలో సానిటేషన్, పరిపాలన, సమయపాలన, నాణ్యమైన వైద్య సేవలు మెరుగుపడ్డాయని తెలిపారు. అంతేకాకుండా పెద్దపెద్ద శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆసుపత్రికి 4 ప్రతిష్ఠాత్మక అవార్డులు కూడా లభించాయని వెల్లడించారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలోని ఇతర జిల్లా ఆసుపత్రులకు ఆదర్శంగా నిలిపిన ఘనత డీ సీ హెచ్ ఎస్ శ్రీధర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిపల్లి సదానందం, తిరుమలేష్, దిలీప్, కనుకుంట్ల సదానందం, నాగరాజు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం శివగలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అశ్విని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట లావణ్య రామ్ రెడ్డి, రాములు, చంద్రకళ, మోతే రామ్ రెడ్డి, మల్లేశం తదితరులు ఉన్నారు.

ఇంటింటికి ఓటరు ధృవీకరణ ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలి

తహసిల్దార్ వరలక్షి ్మ

ప్రభాతవార్త కొనరావుపేట



ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 నుంచి బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ లు) ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ వరలక్ష్మి తెలిపారు. ప్రతి ఓటరు పాస్‌పోర్ట్ సైజు ఫోటోను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. నింపిన ఫారాలను జూలై 24లోగా బిఎల్ఓ లకు అందజేయాలి. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబోబిఎల్ఓమని, మరణించినవారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు మారినవారు, ద్వంద్వ ఓటర్ల పేర్లను మాత్రమే తొలగిస్తామని అధికారులు స్పష్టం చేశారు. ఓటర్లు ఎలాంటి జిరాక్స్ పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఘనంగా పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

పూజల నిర్వహించిన ప్రభుత్వ విప్



చందుర్తి / ప్రభాతవార్త చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటూ పాడి పంటల పండాలని వేడుకున్నారు, ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ ను ముదిరాజ్ సంఘ సభ్యులు, సర్పంచి దేవరాజ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గోట్టే ప్రభాకర్ నాయకులు చింతపంటి రామస్వామి, బొజ్జ మల్లేశం, లక్ష్మారెడ్డి, దూది శ్రీనివాసరెడ్డి, సత్తిరెడ్డి, రఘుపతి ముదిరాజు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

యువత ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి

గోదావరిఖని ఏసీపీ రమేష్

మంథని ప్రభాతవార్త : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తన ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం మంథని లో రిషిత ఫంక్షన్ హాల్‌లో మంథని సీఐ బుద్దె స్వామి, ఏఎస్ఐ మల్లయ్య ఆధ్వర్యంలో కాకతీయ హైస్కూల్, అలోక్ హైస్కూల్, మేరీ మీడియా ట్రిక్స్, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, గురుకులం విద్యార్థినీ, విద్యార్థులకు ఏసీపి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, గతంలో గంజాయి వంటి మత్తు పదార్థాల గురించి చాలా మందికి అవగాహన కూడా ఉండేది కాదని, ముఖ్యంగా 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల తల్లిదండ్రులను, పెద్దలను అడిగితే వారి జీవితంలో గంజాయిని చూసిన సందర్భాలు కూడా చాలా అరుదుగా ఉండేవని అన్నారు. కాలక్రమేణా ఇతర ప్రాంతాల నుంచి ఈ మత్తు పదార్థాలు రాష్ట్రాలకు,జిల్లాలకు, గ్రామాలకు విస్తరించాయని పేర్కొన్నారు.ఒకసారి గ్రామాల్లోకి ప్రవేశించిన తర్వాత అవి కుటుంబాల వరకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాలు యువత శారీరక,మానసిక సామర్థ్యాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని,వారి భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదం ఉందని తెలిపారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకునేందుకు క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.క్రీడలు యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు.సినిమాలు,సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకాకుండా



యువత సానుకూల అంశాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే తప్పుడు ఆకర్షణలు, ధూమపానం,మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించే సందేశాలకు ప్రభావితమవకుండా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వివిధ వృత్తులు చేస్తున్న యువకుల్లో కూడా ధూమపానం,మద్యం, గంజాయి వంటి అలవాట్లు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. సమాజంలో ఇటువంటి చెడు అలవాట్లు క్రమంగా వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.యువత ఎక్కువగా ఈ మత్తు పదార్థాల బారిన పడే అవకాశం ఉన్నందున వారికి అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.మత్తు పదార్థాల వినియోగం, విక్రయం లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినా నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని,వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు,ఉపాధి, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు.

ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాల రద్దు



జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ముత్తారం మండలంలోని పోతారం, మైదంబండ గ్రామాల్లో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలపై సమగ్ర విచారణ నిర్వహించినట్లు తెలిపారు. విచారణలో భాగంగా రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన, సంబంధిత అధికారుల నివేదికలు, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించగా పోతారం గ్రామంలోని సర్వే నెం.59లో 19 ఎకరాలు 01 గుంటల భూమి, మైదంబండ గ్రామంలోని సర్వే నెం.113లో 11 ఎకరాలు 02 గుంటల భూమి ప్రభుత్వ భూములుగా నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తులు సదరు భూములను ఎప్పుడూ సాగు చేయలేదని, భూములు వారి భౌతిక స్వాధీనంలో కూడా లేవని విచారణలో తేలిన నేపథ్యంలో ప్రభుత్వ భూములపై అక్రమంగా సృష్టించబడిన పట్టాలను రద్దు చేసినట్లు తెలిపారు. తదనుగుణంగా సంబంధిత భూములను తిరిగి ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నోషనల్ ఖాతాలో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు జిల్లా యంత్రాంగం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ పట్టాలు, భూ అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు కొనసాగిస్తామన్నారు. ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న వ్యక్తులపై, ప్రభుత్వ భూములపై అక్రమ హక్కులు పొందేందుకు సహకరించిన మిషన్ భగీరథ మంథని సబ్ డివిజన్ హెల్పర్ గుజ్జుల శ్రీధర్ , మంథని ముత్తారం ఎంపిడిఓ కార్యాలయ డేటా ఎంట్రీ ఆపరేటర్ పాదాల సతీష్, ముత్తారం నరేగా ఫీల్డ్ అసిస్టెంట్ ధూమల శ్రవణ్ వారిపై, అలాగే ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై సంబంధిత చట్టాలు, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు.. ప్రజావంచన పాలన

శ్రీధర్ బాబు హిట్లర్ కు ఆదర్శం

ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జి

తాటిపర్తి జీవన్ రెడ్డి

మంథని ప్రభాతవార్త:కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసే ప్రతి కుట్రలో మంత్రి శ్రీధర్‌బాబు బాగస్వాములేనని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ఇంచార్జి తాటిపర్తి జీవన్ రెడ్డి విమర్శించారు. మంథని పట్టణంలోని ఎస్ఎల్‌బీ గార్డెన్ లో మంథని మాజీ ఎమ్మెల్యే, మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ పుట్ట మధూకర్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన పార్టీ సభ్యత్వ నమోదు, సర్ పై బూత్ లెవెల్ ఏజెంట్స్ ల శిక్షణ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి , పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘవీర్ సింగ్ ,మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి వీర్ల వెంకటేశ్వర్ రావులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం నిర్వహించే సర్ కార్యక్రమంపై అప్రమత్తంగా ఉండాలని, దీనిపై పూర్తిగా ప్రజల్లో అవగాహన లేదన్నారు. కేవలం మార్పులు చేర్పులు మాత్రమే అనుకుంటున్నారని, కానీ జూన్ 25 నుంచి జూలై 24వరకు ఎన్యూమెటర్ ఇంటింటికి వస్తారని, ఈ క్రమంలో గతంలో ఓటు కల్గి ఉన్నప్పటికి కూడా ఫాం నిర్ధేశిత సమయంలో సమర్పిస్తేనే ఓటు నమోదు ప్రక్రియ ఆరంభం ఆవుతుందన్నారు. ఫాం నింపివ్వకుంటే ఓటు నమోదు తొలగించే అవకాశం ఉంటుందని, దీనిపై కార్యకర్తలు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పుట్ట మధుకు హోదా ఉన్నా లేకపోయిన పాలక పక్షమా ప్రతిపక్షమా అని ఆలోచన చేయకుండా నిరుపేదల పక్షాన నిలబడుతున్నాడని కొనియాడారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి అనేక పదవులకు వన్నె తెచ్చాడని, ఈనాడు దుద్దిళ్ల కుటుంబాన్ని ఎదిరించగలిగే స్థాయి పుట్ట మధుదేనన్నారు. ఆనాడు తాను శ్రీపాదరావుతో కలిసి పని చేశానని, ఈనాడు శ్రీధర్‌బాబుతో పని చేశామని, అయితే ఇన్నేళ్లలో రాజకీయ గుర్తింపు ఉన్న కుటుంబాన్ని ఎదిరించాలంటే ఎంతో ధైర్యం కావాలని, ఆ ధైర్యం మధు ఒక్కడికే ఉందని గర్వంగా చెప్పారు. అలాంటి నాయకుడికి కార్యకర్తలు, అభిమానులు అండగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు. 2014కు ముందు రైతులు ఎలా దగా పడ్డారో ఈనాడు మళ్లీ అదే పరిస్థితి నెలకొందని, రైతులు దగా పడుతుంటే అరికట్టే బాధ్యత శ్రీధర్‌బాబుకు లేదా అని ప్రశ్నించారు. రైతుల కష్టాలు తెలిసిన నాయకుడిగా ఆనాడు కేసీఆర్ రైతుబంధు పేరిటి ఎకరాలకు పది వేలు ఇస్తే తాము పదిహేను వేలు ఇస్తామంటూ రైతులను మోసం చేశారని, ఈనాడు రైతుబందు బంద్ చేసి రైతుల శ్రమదోపిడి చేస్తున్నారని, తరుగు పేరిట ఎకరాకు ఆరు వేల వరకు దోపిడి చేస్తున్నారని, ఇంత జరుగుతున్నా చదువుకున్న వ్యక్తిగా శ్రీధర్‌బాబు ఎందుకు మాట్లాడటం లేదని, అంటే ఆ దోపిడిలో శ్రీధర్‌బాబుకు బాగస్వామ్యం ఉన్నట్లే కదా అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మంథని వార్త



ఉద్యోగ విరమణ పొందనున్న

జి.ఎం కు ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త



రామగుండం అర్ జీ త్రి జి.ఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ పొందనున్న కార్పోరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ వై.రామిరెడ్డి ని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియాలోని వివిధ గనుల, విభాగాధిపతులతో కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వై.రామిరెడ్డి సింగరేణి సంస్థలో 38 సంవత్సరాల పాటు వివిధ ఏరియాలలో, వివిధ గనులు, విభాగాలలో, వివిధ హోదాలలో విధేయతతో, అంకితభావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు.వలు సంస్కరణలు చేపట్టి ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్లు ఎ.ఉదయభాస్కర్, వి.దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్ వి ఫాటింగ్, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, షబ్బీరుద్దీన్, రవిచరణ్, రాజేశ్వరి, ఆసిఫ్ యాసిన్, ప్రాజెక్ట్ ఇంజనీర్లు చంద్ర శేఖర్, జ్ఞానసంబంధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం

-డిసిసి కార్యదర్శి బుచ్చయ్య పటేల్

రామగిరి ప్రభాతవార్త



మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడం తో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతున్నాయని డిసిసి కార్యదర్శి బుద్దార్తి, బుచ్చయ్య పటేల్ అన్నారు. బుధవారం రామగిరి మండలం బుధవారంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని శంకేశపల్లె వద్ద సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య పటేల్ మాట్లాడుతూఈ సీసీ రోడ్డు నిర్మాణం వలన గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం సులభం అవ్వటంతో పాటు ముఖ్యంగా వర్ష కాలంలో రవాణా సౌకర్యం మెరుగుపడి ప్రజలకు ఎంతో ఉపయోగకారంగా ఉంటుందనీ అన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ అభివృద్ధికి అవసరం అయిన మరిన్ని పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుద్దార్థి విజయ ఏఎంసీ డైరెక్టర్ ఆరేళ్లి శ్రీనివాస్,వార్డ్ సభ్యులు కన్నూరి రాకేష్, కన్నూరి శ్రావణ్, బావు స్వరూప కత్తెరసాల,మరుకు చంద్రశేఖర్, శీలం హర్షిత రాము, పంచాయతీ కార్యదర్శి చొప్పరి రాకేష్, కారోబర్ సతీష్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

ఎస్పి మహేష్

ధర్మపురి,ప్రభాతవార్త

యువకులు,విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ధర్మపురి ఎస్పి మహేష్ అన్నారు. ధర్మపురి మండలం మగ్గిడిలోని మోడల్ స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగంతో ఆరోగ్యంతో పాటు, కెరీర్ పూర్తిగా పాడవుతుందని, ఎట్టి పరిస్థితుల్లో డ్రగ్స్ కు బానిస కాకూడదని సూచించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి, ఉన్నత లక్ష్యాలు సాధించాలని పేర్కొన్నారు. మత్తు పదార్థాల బాలిన పడిన యువకులు తమతోపాటు సమాజంలో ఇతర వ్యక్తులకు సైతం నష్టం వాటిల్లుతుందని అన్నారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించడం,



విక్రయించడం నేరమని, చట్టపరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల నిర్మూలన విషయంలో ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు సైతం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అండగా నిలిచిన దాతలు

శస్త్రచికిత్స కోసం రూ.30 వేల ఆర్థిక సాయం అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త:

అనారోగ్యంతో బాధపడుతూ శస్త్రచికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద విద్యార్థినికి అండగా నిలుస్తూ జగిత్యాల జిల్లా సోషల్ ఫోరమ్ ఉపాధ్యాయులు, కోరుట్ల స్పూర్తి ఉమెన్ టీచర్ అసోసియేషన్ సభ్యులు రూ.30 వేల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే.. గొల్లపల్లి మండలం అగ్గిమల్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న చలిగంటి స్నేహ కడుపులో గడ్డల సమస్యతో కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. శస్త్రచికిత్స కోసం కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయుడు వొళ్ళాల సత్యనారాయణ సోషల్ మీడియా ద్వారా విద్యార్థిని చికిత్సకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.దీనికి స్పందించిన జగిత్యాల జిల్లా సోషల్ ఫోరమ్ ఉపాధ్యాయులు, కోరుట్ల స్పూర్తి ఉమెన్ టీచర్ అసోసియేషన్ సభ్యులు ముందుకు వచ్చి బుధవారం విద్యార్థిని



కుటుంబ సభ్యులకు రూ.30 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని త్వరగా కోలుకుని తిరిగి చదువులో రాణించాలని ఆకాంక్షించారు.ఈ సహాయంపై విద్యార్థిని కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరమ్ రాష్ట్ర బాధ్యులు కొల్లని మహేష్, అరిగెల మహిపాల్, జిల్లా బాధ్యులు దాసరి రామస్వామి, జోగు రవి, కేదార్ల రాజేశం, జెడ్పీహెచ్ఎస్ అగ్గిమళ్ల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, ఉపాధ్యాయులు తిరుపతి, గ్రామ సర్పంచ్ కంకణాల వసంతలక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మల్లన్నపేట పాఠశాలలో ఎస్ఐ కృష్ణసాగర్ రెడ్డి అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఐ ఎం. కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి తదితర మాదకద్రవ్యాల వినియోగం వల్ల శారీరక, మానసిక, ఆర్థిక, సామాజిక పరంగా తీవ్ర నష్టాలు కలుగుతాయని వివరించారు.విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించిన ఎస్ఐ, ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం, కొనుగోలు, నిల్వ లేదా వినియోగం గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలంతా పోలీసు శాఖకు సహకరించాలని పిలుపునిచ్చారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం శివగలపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ తెలిపారు. బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన అశ్విని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి,ఉచితంగా మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఉచిత వైద్య సేవలు అందించిన వైద్యులను, సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుట్ట లావణ్య రామ్ రెడ్డి, రాములు, చంద్రకళ, మోతే రామ్ రెడ్డి, మల్లేశం తదితరులు ఉన్నారు.

ప్రజా పాలన అంటే ప్రజాధనాన్ని కొల్లగొట్టడమేనా

సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం



రుద్రంగి ప్రభాత వార్త: ప్రజా పాలన అంటే ప్రజాధనాన్ని కొల్లగొట్టడమేనని, ధాన్యం కొనుగోలులో ప్రజాధనం దుర్వినియోగానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దేగావాత్ తిరుపతిలు అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరా చౌక్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల కమలాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కుంభకోణం జరిగిన సంఘటనపై మాట్లాడుతూ.. ప్రజా పాలన అని చెప్పుకుంటున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా పాలన అంటే రైతులు పండించిన ధాన్యాన్ని దోపిడీ చేయడమా, ప్రజాపాలన అంటే ప్రజాధనాన్ని కొల్లగొట్టడమా అని ప్రశ్నించారు. దీనికి కాంగ్రెస్ నాయకులు దీనికి సమాధానం చెప్పాలన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రధాన అనుచరులు ధాన్యం కుంభకోణంలో ప్రధాన నిందితులుగా ఉండటం అనేక అనుమానాలకు తావిస్తున్నదన్నారు. మరి వీరి వెనకాల ఎవరి హస్తముందో ఆ కోణంలో దర్యాప్తు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. స్థానిక ఎమ్మెల్యే వాళ్ళ అనుచరులకు డీసీఎంఎస్, ప్యాక్స్, ఏఎంసి కేంద్రాల ద్వారా వడ్ల మరియు మక్కల కొనుగోలు కేంద్రాలను ఇవ్వడంతోనే ఈ ధాన్యం కుంభకోణం చేశారని అనుమానం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు వాస్తవ విషయాలు తెలుసుకొని ప్రెస్ మీట్ పెట్టలన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎలాంటి ప్రెస్ మీట్ పెట్టకముందే కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి మా నాయకునికి ఈ కుంభకోణానికి ఎలాంటి సంబంధం లేదు ప్రతిపక్ష పార్టీలు అనవసరంగా మా నాయకుని ఎదుగుదల ఓర్వలేకనే ఇలాంటి నిందలు వేస్తున్నారని, మా బీసీ సామాజిక వర్గం నుండి వచ్చిన నాయకునిపై బురద జల్లుతున్నారు అని అంటున్నారని, ప్రతి చిన్న విషయానికి ప్రెస్ మీట్లు పెట్టె ఎమ్మెల్యే వారి సొంత గ్రామంలో మరియు సొంత నియోజకవర్గంలో సొంత జిల్లాలో ఇంత పెద్ద భారీ కుంభకోణం బయటపడ్డప్పటికీ ఇప్పటివరకు కూడా ఇట్టి విషయం పైన మాట్లాడకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, కంటే రెడ్డి, చెప్పాల గణేష్, ఉప్పలూటి గణేష్, మంచే రాజేశం, దయ్యాల పెద్దలు, సింగారపు గంగాధర్, నరేష్, మల్లయ్యలతో తదితరులు పాల్గొన్నారు

ధర్మపురి వార్త



రైతులకు పంటల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలం లోని మద్దులపల్లి గ్రామంలో బుధవారం పంటల పరిరక్షణ పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని సర్పంచ్ వెలమ బలరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డీపీడీ ఆత్మ ఎం. జాన్ సుధాకర్ మాట్లాడుతూ రైతులకు పంటల్లో ఎరువుల సమతుల్య వినియోగం, ప్రభుత్వం సూచించిన ఏడు వరి రకాల ప్రాముఖ్యత, వాటి సాగులో తీసుకోవాల్సిన మెళకువలు, నానో ఎరువుల వినియోగం, అవసరానికి మించి రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకూడదనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే పచ్చిరొట్ట విత్తనాల వినియోగం, సేంద్రియ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారి అశ్విని, ఉప సర్పంచ్ తిరుపతి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

వివో భవనానికి భూమిపూజ

పెగడపల్లి, ప్రభాతవార్త:



పెగడపల్లి మండలం నామపూర్ గ్రామంలో బుధవారం సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ వివో భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి మహిళా సంఘాల అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలగందుల విష్ణు, వార్డు సభ్యులు, పంచాయతీరాజ్ సహాయ ఇంజనీరు కళ్యాణ్ రెడ్డి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మండల ప్రాజెక్టు నిర్వాహకుడు రవివర్మ, సమన్వయకర్త స్వామి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, మాజీ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, గ్రామ వివోలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురిలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశం

ధర్మపురి,ప్రభాతవార్త

ధర్మపురి మున్సిపల్ పరిధిలోని 13 వార్డులో బండారి దీప,శంకర్ దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు పూర్తికాగా బుధవారం గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, వార్డు కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి ని లబ్ధిదారులు శాలువాతో సన్మానించారుఅనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంతో ఎంతోమంది పేదవారికి సొంతంగా ఇల్లు నిర్మించుకునే అవకాశం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ లక్ష్యం

బీఎల్ఏలకు రాజకీయ పార్టీలు గుర్తింపు కార్డులు ఇవ్వాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అధికారులు, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ఎస్ఐఆర్ పై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఈ నెల 25 వ తేదీ ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లాలో మొత్తం 549 పోలింగ్ కేంద్రాలు ఉండగా, 55 మంది బీఎల్ఓ సూపర్ వైజర్లు, 549 మంది బీఎల్ ఓ లు ఉన్నారని వెల్లడించారు. జిల్లాలో 4,75,694 మంది ఓటర్లు ఉండగా, 2,28,579 మంది పురుషులు, 2,47,072 మహిళలు, 43 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని వెల్లడించారు. వీరిలో 4,04,414 మంది మ్యాపింగ్ పూర్తి అయిందని, ఇంకా 71,280 మంది ఇంకా మ్యాపింగ్ చేయాల్సి ఉందని తెలిపారు. ఓటర్ జాబితాలో ఉన్న ఓటర్ల అందరికీ బీఎల్ఓలు ఈ నెల 25 వ తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు ఇంటింటికీ వచ్చి ఎన్యూమరేషన్ ఫారాలు ఇస్తారని పేర్కొన్నారు. బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు ఓటర్లు పూర్తి వివరాలతో ఎన్యూమరేషన్ ఫారాన్ని సమర్పించాలని, అలాగే ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా జూలై 31వ తేదీలోగా అందజేసి,రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన బీఎల్వో ఎవరో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అభ్యంతరాలు, ఫిర్యాదులు, కొత్త క్లెయిమ్‌లు ఉంటే ఆగస్టు 30వ తేదీలోగా సమర్పించాలని సూచించారు. భారత పౌరసత్వ నిబంధనల ప్రకారం పుట్టిన సంవత్సరాన్ని ఆధారంగా తీసుకుని అవసరమైన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని చెప్పారు. సెప్టెంబర్ 28, 2026 నాటికి అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లను పరిష్కరించి, అక్టోబర్ 1, 2026న తుది ఎస్ఐఆర్ ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు.ఇల్లు తాళం వేసి ఉంటే బీఎల్వోలు మూడు సార్లు సందర్శిస్తారని చెప్పారు. ఓటర్లు వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యూమరేషన్ ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకుని పూరించవచ్చని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితాలో పేరు లేకపోతే ఫారం6 ద్వారా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ప్రతి రాజకీయ పార్టీ బూత్ స్థాయిలో బీఎల్ఏలను నియమించి,వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఒక్క అర్హులైన ఓటరు కూడా ఓటు హక్కు కోల్పోకూడదనేదే జిల్లా యంత్రాంగం లక్ష్యమని పేర్కొన్నారు .దేశంలో అర్హులైన ఓటరు ఒకే చోట ఓటు హక్కు కలిగి ఉండాలనేది ఎన్నికల సంఘం లక్ష్యమని స్పష్టం చేశారు. ఒక వ్యక్తి ఒక చోట కాకుండా ఎక్కువ చోట్ల ఓటు హక్కు కలిగి ఉండడం నేరమని తెలిపారు.ఇంటింటి సర్వే సమయంలో బీఎల్వోలకు బీఎల్ఏలు సహకరించాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని, సరైన పత్రాలతో ఫారాలు నింపడంలో సహాయం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆకాంక్షించారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామంలో బుధవారం నిర్వహించిన పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. అమ్మవారి కరుణాకటాక్షాలు రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సామరస్యాన్ని పెంపొందించడంతో పాటు యువతకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు.ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో తలపై బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు. డప్పు చప్పుళ్లు, భక్తుల జైకారాల మధ్య నిర్వహించిన బోనాల ఊరేగింపు ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ప్రతినిధులు, ముదిరాజ్ సంఘ నాయకులు, మహిళలు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలి
సార్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలి
జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు.బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించనున్నట్లు వెల్లడించారు.బీఎల్వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్వోలు, బీఎల్వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

సీపీ గౌస్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం (జూన్ 26) సందర్భంగా, తెలంగాణ ఈగల్ ఫోర్స్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఖియాంటీ డ్రగ్ అవేర్నెస్ వీక్‌ఖి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో దుర్శెడ్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులతో మాదక ద్రవ్యాల దుర్వినియోగంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కరీంనగర్ లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ ఈ అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు .భవిష్యత్తు తరాలైన యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించేందుకు పోలీసు శాఖ నిరంతరం అవసరమైన చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, యాంటీ నార్కోటిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ రఫీక్ ఖాన్ స్థానిక కార్పొరేటర్ రవీందర్, ఎస్సై లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీరు నిలిచే.. మరమ్మతు మరిచే

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



చిన్నపాటి వర్షానికి రోడ్డంతా నీరు నిలిచి, రాకపోకలకు ఇబ్బందిగా మారింది.మండలం లోని మర్తన్ పేట గ్రామం అంబేద్కర్ చౌరస్త బస్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు నిలవడం వల్ల, బస్సు కోసం వేచి ఉన్న ప్రయాణికులపై అటుగా వెళ్లుతున్న వాహనాల తో రోడ్డు పై ఉన్న నీరు ప్రయాణికులపై పడడంతో ఇబ్బందులకు గురయ్యారు. బస్టాండ్ ప్రాంతంలో వర్షపు నీరు నిలిచినప్పటికీ మరమ్మత్తు చేపట్టడంలో పాలకవర్గం,పాలకులు చోద్యం చూస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

అభివృద్ధి.. సంక్షేమం ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ముందుకు

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోనీ తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో ముందుకు సాగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి మండల పరిధిలోని రెవెల్లిలో మాల సంక్షేమ సంఘం భవనానికి 5లక్షల రూపాయల ప్రొసీడింగ్ ను గ్రామ సర్పంచ్ బందారపు అజయ్ కుమార్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కి తెలంగాణ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉండి, అన్ని వర్గాల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి తో పలు ప్రభుత్వ పథకాలు అమలు పరచుతూ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే క్రమంలో ముందుకు వెళుతుందన్నారు. నన్ను గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉండి వారికే సేవ చేయడమే కర్తవ్యంగా ముందుకు సాగుతామని సత్యం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.